కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథే రఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్స్ మారాపురం. కర్నూలు జిల్లా

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 94] విజయవాడ • 18-6-1964 గురువారం [6 పేజీలు 7 న.పై.

'వ్యాపారస్తులవద్ద ధాన్యం నిల్వలున్నా మార్కెట్లో మాత్రం కొరత'

వార్ధాసభలో ప్రధానిశాస్త్రిప్రకటన

త్వరలో జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో ఈవిషయమై కొన్ని ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలమని వెల్లడి

వార్ధా, జూన్ 17

వ్యాపారస్తులవద్ద తగినన్ని ధాన్యం నిలవలున్నప్పటికీ మార్కెట్లో మాత్రం ధాన్యం తగినంత లేదని, ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇక్కడ బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు జూలై నెలలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఈ విషయమై కొన్ని ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలదని కూడా శ్రీ శాస్త్రి వేదికపై అన్నారు.

వ్యాపారులవద్ద తగినన్ని ధాన్యం నిల్వలున్నా, మార్కెట్లలో అట్కాంకావటంలేదని చెప్పారు. సమాజంవల్ల తమకున్న బాధ్యతను ప్రజలువిస్మరించరానీ, ప్రజల ప్రాణాలతో వ్యాపారులు చెలగాట మాడరాదనీ అయన అన్నారు.

తన ప్రసంగంలో శ్రీ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు:

ప్రధాని ఎన్నిక ఏకగ్రీవంగా జరగటంవల్ల, భారతదేశం ప్రపంచంలో అనుభవం గడించిన దేశంగా గుర్తింపుకు వచ్చింది.

ఇటీవల అనేక దేశాల దౌత్యప్రతినిధులు కలుసుకొని, ప్రధాని ఎన్నిక ఏకగ్రీవంగా జరగటం ఎట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు నెహ్రూ చనిపోతే తర్వాత ఏమవుతుందో ననే భయం వారి మనస్సుల్లోవుంది. కాని వారి భయ సందేహాలన్నీ పటాపంచలయ్యాయి.

దేశంలో ప్రజాస్వామ్యం వేళ్లూనినా ఇంకా అది బలపడవలసి ప్రభుత్వానికీ, ప్రజలకు మధ్య పరస్పర సహకారం అవసరం. ప్రజాస్వామ్యాన్ని ఇందులో ఏ ఒక్కరూ ఇంతకాలం బలపర్చలేరు.

ఒకొక్కప్పుడు అన్నిపరిస్థితులూ బాగున్నా, కొన్ని పనులను చేయలేని పరిస్థితి ప్రభుత్వం పడుతుంది.

దేశంలో ఐక్యత అవసరం. కుల, మత, భాషా ప్రాతిపదికలపై వివక్షలు తగవు. విద్య ఉద్యోగం, పేదరికం నిర్మూలించడానికి దేశ ప్రజలందరి ఉత్సాహాన్ని ఒక మార్గాన పెట్టాలి

తర్వాత సేవాగ్రామ్ ఆశ్రమవాసుల నుద్దేశించి ప్రసంగిస్తూ లక్షలాది దేశప్రజలకు ఆత్మశక్తి నుంచి నంపడలు చేకూర్చడానికి ప్రణాళికా వేత్తలు మార్గాలు, పద్ధతులు అన్వేషించాలి అన్నారు

నేను పాతకాపునే! ప్రజాసామాన్యపు ఆర్థికస్థితి మెరుగవర్చడానికి ప్రణాళికా వేత్తలు ప్రయత్నించాలి.

మహాత్మాగాంధి ఒక జ్యోతిని వెలిగించారు దానిని స్వర్గీయ నెహ్రూ మరింత తేజోవంతం చేశారు. ఇక దానిని ఆరనీయకుండా ముందుకు పురోగమింపవలసిన బాధ్యత మనందరిపైనా వుంది.

ఎంత అల్పదేయమైన పట్టుదల, దీక్ష అత విశ్వాసంవుంటే, దేశాభివృద్ధికి ఎంతో కొంత తోడ్పడగలదు.

అంతకు ముందు వార్ధాబహిరంగ సభలో ప్రసంగిస్తూ, దేశాభివృద్ధికి ప్రభుత్వంచేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని కోరారు

ప్రధాని నయినంత మాత్రాన నేను గొప్పవాడినయినా ననుకోవటంలేదు. ప్రజలప్రేమాభిమానం. సహకారంతో గణనీయమైన ఫలితాలను సాధించినప్పుడే దేశానికి మేలుచేసినట్లు భావిస్తాను.

నెహ్రూ మృతిచెందిన ఫలితంగా నాపై పెద్దభారం పడింది దేశంలో పేదరికం అవిద్య, నిరుద్యోగం ఉండరాదని స్వర్గీయ నెహ్రూ వాంఛ, అందుకు తీవ్రప్రయత్నం అవసరం.

వార్ధాలో కొంతసేపు ఉన్నతర్వాత శ్రీ శాస్త్రి ఆదార్శ వినోభాదేవీ కలుసుకోవడానికి కమ్రిపాస వున్న జమినీ గ్రామానికి వెళ్ళారు

భావేతో చర్చలు

శ్రీ శాస్త్రి సర్వోదయ నాయకుడు వినోభాభావేతో రెండుగంటలకు పైగా సంప్రదింపులు జరిపారు.

వార్ధానుండి రావటంతోటే శ్రీ శాస్త్రి భావేను కలుసుకొని ఆయన ఆరోగ్యాన్ని గురించి తెలుసుకున్నారు. 20 నిమిషాలు లాంఛనంగా సంప్రదింపులు జరిపిన అనంతరం ఆయన మధ్యాహ్నం భోజనం చేశారు

మధ్యాహ్నంసుంచి శ్రీ భావేతో 2 గంటలు చర్చలు జరిపారు. ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణకూడా ఈ చర్చలలో పాల్గొన్నాడు.

తర్వాత శ్రీ శాస్త్రి వార్ధాలో పత్రికలవారితో మాట్లాడుతూ, తమ సంభాషణలు వ్యక్తిగత స్వభావం కల్గిన వన్నాడు. కాశ్మీర్ సమస్య, చైనా-భారత సరిహద్దు సమస్య చర్చలలో వచ్చాయని చెప్పారు.

"నిర్దిష్టంగా దేనిని గురించీ చర్చించ లేదు. అనేక సమస్యలపై శ్రీ భావే ఆయన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వాటన్నింటినీ గురించి చెప్పటం కష్టం.

దేశ విషయాలన్నింటినీ శ్రీ భావే జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. ఇతర దేశాల విషయాలను గురించి కూడా అంతే, ఆయన్ను కలుసుకొని అనేక సమస్యలపై చర్చలు జరపటం సంతోషదాయకం

చైనా, పాకిస్తాన్ దేశాలు రెండూ మన పొరుగుదేశాలు. పొరుగుదేశాలతో స్నేహంగా ఉండటం ఎప్పుడూ వంచిదే.

భారత-పాకిస్తాన్ దేశాలు కలిసి కాశ్మీర్ సమస్య పరిష్కారంకాగలదని షేక్ అబ్దుల్లా చేసిన సూచనను అయూబ్‌ఖాన్ తిరస్కరించినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ప్రశ్నించినప్పుడు శ్రీ శాస్త్రి, "ఆ విషయ అంతటితో ముగిసింది." అన్నారు. 'ఆ విషయాన్ని గురించి అబ్దుల్లా ఇక ఏమీ చెప్పరు' అని చెప్పారు.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరయిన తర్వాత రెండు మూడు దేశాలతో సర్వటిస్తాను. కైరో సందర్శన విషయం వాదావు అది రూఢిఅయినప్పుడేనని అన్నారు.

జూలై 5వ తేదీన తాను లండన్‌కు బయలుదేరుతాననీ సమావేశం అయినతర్వాత రెండు మూడురోజులు లండన్‌లో వుంటాననీ చెప్పారు.

దాన్ కమిషన్ నివేదిక

దాన్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు ప్రకటించలేదని అడిగిన ప్రశ్నకు ఆ సమయంపై ప్రభుత్వం ఒక నిర్ణయం చేయవలసి వుంటుందన్నారు.

వంశాలు ముఖ్యమంత్రిపై వచ్చిన ఆరోపణలను తెలుసుకోవాలని ప్రజలు ఆతురత చెందుతున్నారని ఒక విలేకరి అనగా "కైరాన్ ఏమి చేస్తారన్నది నాకు ముఖ్యం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యివ్వడం ద్వారా ఆయన గౌరవమయిన పనిచేశారు" అని సమాధానం యిచ్చారు.

ధరల పెరుగుదల కొనసాగితే కంట్రోళ్ళు తప్పవు

అశోక మెహతా ప్రసంగం

బొంబాయి, జూన్ 16

అందోళనకరంగా తయారయిన ధరలు ఇంకా పెరగడమే కొనసాగితే, కంట్రోళ్ళు దించే విషయమో, లేక ధరల అదుపుకు ఏదో ఒక మార్గాన్నిఅన్వేషించటమో ప్రభుత్వం చేయక తప్పదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా వేదికపైనన్నారు

కాగితం వ్యాపారుల వార్షిక మహాసభను ప్రారంభిస్తూ, దేశాభివృద్ధికి వీలుగా, వ్యాపారులు, ఉత్పత్తిదార్లు సాంఘిక చైతన్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

పరకులను దాచటం, నిల్వలను పెంచటం, ధరలు పెరుగుదలవల్ల, అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడతాయని అన్నారు

అహార ధాన్యాల ధరలు పెరుగుదలను గురించి ప్రస్తావించి యిలా అన్నారు

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఉత్పత్తి పెరిగింది. అయినా ధరలు పెరిగాయంటే అధిక లాభాలకోసం కొందరు సరకును దాచివేస్తున్నారనే అనుకోవాలి. కాని దానికి ప్రజల ప్రతిపాదన తప్పదు.

పశ్చిమ పాకిస్తాన్‌లో తుఫాను బీభత్సం

250 మంది చనిపోయినట్లు, రెండుకోట్ల యాభై లక్షల ఆస్తి నష్టమైనట్లు అంచనా

కరాచీ జూన్ 16

పశ్చిమ పాకిస్తాన్‌లోని హైదరాబాద్ ప్రాంతంలో ఈ వారాంతంలో సంభవించిన తుఫాను ఫలితంగా 120 మందివరకూ చనిపోయారని నేటి రాత్రి ఇక్కడికి అందిన వార్తలనుబట్టి అంచనా వేశారు.

హైదరాబాద్ డివిజనులో 135 మంది చనిపోయారనీ, తర్కాల్ జిల్లాలో వందమంది పైగా చనిపోయారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

అంతకుముందు అందిన సమాచారాన్నిబట్టి మూడు వేల యిండ్లు ధ్వంసమైనాయి

విపరీతమైన వేగంతో వచ్చిన ఈ తుఫాను వీరత్వంలో వందలాది పశువులు అహుతి అయినాయి

తుఫానువలన నష్టమైన పైరులు, పశువులు, ఇతర ఆస్తులు మొత్తం రెండుకోట్ల యాభై లక్షల రూపాయలవరకూ వుండగలదని అంచనా వేశారు.

అధికారులు చెబుతున్న విషయాన్నిబట్టి మూడువేల పశువులు చనిపోయాయి

గ్రామీణ ప్రాంతాల్లో చనిపోయినవారి సమాచారం ఇంకా తెలియలేదని జిల్లా డిప్యూటీ కమిషనర్ అన్నారు.

తంగా పీర్పద్ద వివక్కర పరిస్థితి ఆందోళనకు దోహదం చేస్తున్నది.

అహార ధాన్యాల వ్యాపారాన్ని చేబట్టడానికి అవసరమయిన యంత్రాంగాన్ని ఇప్పటినుంచే నెలకొల్పటం ప్రారంభించాలి లేకపోతే ఎంతలా తరుణాలనికి అవి ఎనిచేయటం అసాధ్యమవుతుంది.

అలాగే ఎస్సిసబెంగాల్‌లో పీర్పర పడిన కొత్త డిపోలకు వెంటనే ధాన్యాలను సప్లయిచేయాలి దొంగ వ్యాపారులను కఠినంగా శిక్షించి, దొంగ నిల్వలను బయటికి లాగాలి. ఇందుకు ప్రజల సహకారాన్ని తీసుకోవాలి"

మంత్రి సమాధానం

అహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం వెంటనే చేబట్టడం అసాధ్యమని మంత్రి చెప్పినట్లుతెలుస్తున్నది ప్రభుత్వంధాన్యంవ్యాపారాన్ని చేబట్టడానికిముందు అవసరమయిన యంత్రాంగాన్ని ఏర్పరుచుకోవాలని అన్నట్లు తెలుస్తున్నది

ప్రభుత్వమే ధాన్యం వ్యాపారం చేపట్టాలి

అహారమంత్రికి కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 16

యావత్తు దేశమంతటా అహార పరిస్థితి ఆందోళనకరంగా వుందనీ, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ పరిస్థితి మరీ నికృష్టంగావుందనీ, జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయనీ, అందువల్ల ఇప్పటికయినా అహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం చేబట్టాలని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీమతి రేణూ చక్రవర్తి, శ్రీ ఇంద్రజిత్ గుప్తా శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

ఆ మెమొరాండంలో ఇంకా ఇలా వుంది: "దేశమంతటా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి దీనికి ఒక అంతంటూ కనపడటంలేదు పశ్చిమ బెంగాల్ పరిస్థితి మరీ నికృష్టంగావుంది.

ప్రభుత్వం ఎన్నివాగ్దానాలుచేసినా, బోగస్ వ్యాపారులు ధాన్యం నిల్వలను దాచివేసి, అధిక లాభాలు కొల్లగొడుతూనే వున్నారు.

గత కొలదివారాలుగా మార్కెట్టునుండి బియ్యం మాయమయినాయి ఎక్కడా కంట్రోలు ధరకు బియ్యం దొరకటంలేదు, బ్లాక్ మార్కెట్టులో మామూలు ధరకంటే కిలో 1 కి 2 లేక 3 రూపాయలు ఎక్కువ పెడితే కాని దొరకటంలేదు వంట నూనెలు, చేపల విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉంది.

ధాన్యం వ్యాపారాన్ని వెంటనే ప్రభుత్వం చేబట్టడానికి విరాకరించిన పక్షమే ఇకనైనా నిల్వలను బయటకుండి. స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకోవటం లేదు

ప్రభుత్వ అధికారులు వారందరినీ ఎలి

ఉత్తర జపాన్‌లో ఘోర భూకంపం

10 వేల గృహాలు నేలమట్టం, నిగాటా నగర విధ్వంసం, పలువురి మరణం

టోకియో, జూన్ 17

నిన్న జపానులో సంభవించిన ఘోరభూకంపం ఫలితంగా మొత్తం 10 వేల గృహాలు నేలమట్టమయ్యాయి నిగాటా పట్టణం 3 వంతులపైగా ధ్వంసమయ్యింది 24 మంది చనిపోగా, 280 మంది గాయపడ్డారని పోలీసులు అంటున్నారు

ఇంకా చాలామంది అంతు తెలియటం లేదు, వాయవ్య జపాన్‌లోని నిగాటానగరం ఈ భూకంపంవల్ల బాగా దెబ్బతిన్నది. ఈ నగరంలో సుమారు 800 భవనములు కూలిపోవటమో నాశనం కావటమో జరిగింది. నగరంలో మూడవవంతు పైగా నాశనమై దని అధికారులు అంటున్నారు. ఈ నగరంతో 6 గురు చనిపోయారు 37గురు గాయపడ్డారు పశ్చిమ తీరనగల ఈ నగర దృశ్యాలు చాలా భయంకరంగా వున్నాయి.

కూలిపోయిన భవనశిథిలాల మధ్య నీళ్ళుతో, వీధి దీపాలు కూడా లేక నగరమంతా భయంకరంగా వుంది

నిగాటా నగరానికి దాదాపు మిగతా ప్రపంచంతో ఏ సంబంధాలు లేకుండా అయిపోయింది. టెలిఫోన్ సంబంధాలు లేవు రైళ్ళరాకపోక లేవు వంతెనలు కూలిపోయి వాహనాలు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి విమానాల రాకపోకలు నిలిచి పోయాయి.

అనేకచోట్ల రోడ్లు బీటలు తేలి వున్నాయి పెద్దపెద్ద వంతెనలు కూలిపోయినాయి రాత్రయా నగరంలో విద్యుత్ సప్లయి లేదు. ఇక్కడ టెలిఫోన్ ప్రసారక కేంద్రం మినహా నగరంలో జరుగుట ప్రవర్తనకి ఏ సంబంధ లేకుండా పోయింది.

జపాన్ ఉత్తర ప్రాంతంలో రైల్వే లైన్లు చాలా భాగం ధ్వంస మయినాయి.

దుఃఖాతురులు టోకియోలో ప్రజలు తమ బంధువుల యోగక్షేమాలు తెలుసుకోలేకుండుకు పోలీసుల వద్దకు, రేడియో, టెలివిజన్ల వద్దకు చేరుతున్నారు

జపాన్ మంత్రివర్గం గతరాత్రి అత్యవసరంగా సమావేశమయింది. 800 మందిగల ఆత్మరక్షక దళాన్ని ఇప్పటికీ నిగాటాపట్టణానికి ఎంపారు.

సైనికదళాల రాక

జపాన్ ఉత్తరుకోస్తాలో వచ్చిన, పెద్ద భూకంపంలో ధ్వంసమై తగులబడి పోతున్న నిగాటా నగరంలో సైనికదళాలు నేడు ప్రవేశించాయి నలభై ఏళ్ళ ఈమధ్యజపాన్‌లో యింత భయంకర భూకంపం రాలేదు.

నగరంలోవున్న రెండు మూకెత్తుడి కర్మాగారాలు తగులబడి పోతున్నాయి మానెముంటల నార్పడానికి అమెరికా విమానాలు మంటపై రసాయనిక ద్రవ్యాలను చల్లుతున్నాయి

భూకంపం సంభవించిన ఈనగరం రేవులో వున్న ఓడలు దెబ్బతిన్నాయి అయితే వేటనే వాటిని నమ్మద్రలోపలికి తరలించాడు, కాని వాటి అతీగతి తెలియటం లేదు.

భూకంపం మూలంగా సముద్రపు అలలు లేచి తీరంలోవున్న అనేక వాహనాలను సముద్ర గర్భంలోకి ఎత్తుకుపోయాయి

మృతులసంఖ్య పెరగవచ్చునని అధికారులు అంటున్నారు.

ఈ నగర జనాభా 3 లక్షలు

ఉత్తర జపాన్‌లో మొత్తం 10 వేల గృహాలు పైగా నేలమట్టమయ్యాయని అధికారులు అంటనా.

పారైపోయిన నగరం రోడ్డును బాగుచేయడానికి వార్తా సంబంధాలకు, నీటి సరఫరాకి 2 500 మంది అత రక్షక పైనికులు వెళ్ళారు

నిగాటాలో 38 కేంద్రాల్లో ఆయిల్‌టాంకులు అంటుకొని మంటలు మండుతున్నాయి

"ఐక్యంగా ప్రజలను ఆదుకోవాలి"

పరస్పర నిందారోపణలకు సమయంకాదని శ్రీ రాజశేఖరరెడ్డి విజ్ఞప్తి

గృహదహనాలపై న్యాయవిచారణకై డిమాండు

విజయవాడ, జూన్ 16

"విజయవాడలోని అగ్నిప్రమాదాలను గురించి న్యాయవిచారణ జరపాలనీ, గట్టి నిర్మాణంతో కూడుకున్న దుండగుల ముఠా ఈ గృహదహనాలకుకారణమనేందుకు నిదర్శనాలు కనబడుతున్నాయ"నీ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడొక ప్రకటన చేశారు "అన్ని రాజకీయపార్టీలూ, ప్రజానంస్థలూ, ప్రభుత్వమూ కలిసికట్టుగా ఈ విషమ పరిస్థితి నెదుర్కోవా"లని విజ్ఞప్తి చేశారు శ్రీయుతులు చలసాని వెంకటరత్నం మోటూరి హనుమంతరావు బి పోతరాజులూ, టివారిని అరెస్టుచేయడం ప్రజల్లో మనోనిబ్బరం పెంచడానికి తోడ్పడజాలదన్నారు

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రకటన పూర్తి పాఠం ఇదీ ఉంది:

"విజయవాడలోనూ, చుట్టుప్రక్కల ప్రాంతాల్లోనూ జరిగిన గృహదహనాలు దుష్టబుద్ధితో జరిగినవే. నిగూఢమైనవిన్నూ ఇప్పుడూ కావలివే, సర్వప్రమా తగులబడిపోయిన ప్రజలు పూర్తిగా నిరాశ్రయులై అలమటిస్తున్నారు తుచ్ఛగా మిగుకున్న అగ్నిప్రమాదాలు కారణంగానూ, విపరీతంగా వ్యాపిస్తూన్న పదార్థాల వల్లనూ, విజయవాడ పట్టణ ప్రజలు భీతావహులై ఉన్నారు. దురదృష్టవశాత్తు అది కాలువ అలస్యంగా కదిలారు. సంఘ వ్యతిరేక దుడగులను పట్టివేయడానికి వెనువెంటనే గట్టిప్రయత్నాలు చేయలేకపోయారు. అగ్ని బాధితులకు ఇప్పుడు సహాయం కూడా చాల తక్కువ దానిని పెంచాలి

ప్రజల జాగరూకత

'మొదటి దిగ్భ్రాంతులై, గందరగోళంలో పడిపోయినప్పటికీ విజయవాడపౌరులు అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన జాగరూకత కనబరుస్తున్నారు ప్రజలు రాత్రి బయట్లో కాపలా కాస్తున్నారు. అనేక సందర్భాల్లో మంటలు బయలుదేరి బయలుపేరడతోనే, అవి వ్యాపించక ముందే ఆర్పివేశారు

'ఈ సర్వనాశకాండను గురి చేసి యదార్థాన్ని బయట పెట్టడంకోసం, ప్రభుత్వం న్యాయ విచారణను ఏర్పాటుచేయాలి ఈగృహదహనాలకు గట్టి నిర్మాణంతో కూడిన ఒక దుండగుల ముఠా కారణం అనే మాట విదర్శనాలు కనబడుతున్నాయి. న్యాయ విచారణ జరపడంవల్ల మాత్రమే అసలు వేర్పుటను బయట పెట్టడం సాధ్యమవుతుంది.

రాజకీయ నాయకులు పరస్పర ఆరోపణలు సాగించుకోడానికి ఇది సమయం కాదు. ప్రజలకు సంతరించిన ఈ మోరవిపత్తును సంకుచిత రాజకీయ ప్రయోజనాలను సాధించుకోడానికి ఉపయోగించుకునేందుకు ఎవ్వరూ పూనుకోకూడదు.

అన్ని రాజకీయ పార్టీలూ, ప్రజాసంస్థలూ, ప్రభుత్వమూ, ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కలసికట్టుగా కృషిచేయాలి పరిస్థితిని అదుపులోకి తెచ్చి ప్రజలకు మనోనిబ్బరాన్నీ భద్రతనూ చేకూర్చాలి. ఈ కృషిలో తన సంపూర్ణ సహకారాన్ని అందజేయడానికి మా పార్టీ సిద్ధంగావుంది ప్రభుత్వం రాజకీయ పార్టీల సహకారాన్ని పొందాలి కమ్యూనిస్టు నాయకులలో ఒకరయిన విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అయిన శ్రీ దలసాని వెంకటరత్నం పోటీ కమ్యూనిస్టుపార్టీ ముఖ్యనాయకులలో ఒకరయిన శ్రీ మోటూరి హనుమంతరావు శాసనసభ్యులు శ్రీ తమ్మిన పోతరాజులాంటి రాజకీయ నాయకులను అరెస్టు చేయడం ప్రజల్లో మనోనిబ్బరం పెంపొందించడానికి తోడ్పడజాలదు. వారిని ప్రభుత్వం విడుదలచేసి, వారి సహకారం పొందాలి

"కాంపా గోడీ కోల్పోయినవారికి తక్షణం సహాయం అందజేయాలి, అగ్ని బాధితుల సహాయనిధికి ఉదారంగా విరాళాలు సమర్పించాలని రాష్ట్రప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను."

లేదా రెండు మార్కెట్ల విధానానికి కొంతకాలం ఉన్న విషయం స్పష్టమే. ఉక్కు, బొగ్గు మొదలైనవాటిని పరిశ్రమల వారీగా ముందు వెనుకల ప్రాధాన్యతనుబట్టి సరఫరా చేయవలసివస్తుంది. జీవితావసరవస్తువుల విషయంలో ఆదాయాలు అనుసరించి వస్తువులను అందించవలసి ఉంటుంది. అందుకు తగ్గ యంత్రాంగం చాలా విశాలమైనదిగా ఉండకతప్పదు. ఎ. పి. ఎ.

ధరల స్థిరీకరణకు "రెండుమార్కెట్ల" పద్ధతి

త్వరలో జరుగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశానికి ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 17

ధరలను అదుపులోనికి తీసుకొని రావడానికి జీవితావసర వస్తువులను ప్రైవేటు వర్తకులద్వారానే కొనుండా ప్రభుత్వ యాజమాన్యసంస్థల విక్రయించే ప్రతిపాదన త్వరలో ఇక్కడ జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించనున్నారు.

ఈ రెండు మార్కెట్ల విధానాన్ని బట్టల పరిశ్రమ యజమానులు ఇవివరకే ప్రణాళికా సంఘానికి సూచించారట తక్కువ ఆదాయాలు కలవారికి కావలసిన రకాల బట్టలు, కావలసిన మొత్తం బట్ట ఎంతో ప్రభుత్వం లెక్కలు తయారు చేసి వివిధ మిల్లులకు కోటాలు పంచుతుంది ఎన్నడెన్నుడు ఏయేమిల్లు ఎంత ఉత్పత్తిచేసి ప్రభుత్వానికి అందజేయాలో కూడా నిర్దేశించుతుంది ఈ మిల్లులు ఆయా కేటీలలో ఉత్పత్తిని ప్రభుత్వ వ్యాపార సంస్థలకు అప్పగిస్తాయి

ఈ విధంగా ప్రభుత్వ యజమాన్యాన సామాన్యప్రజలకు కావలసిన వివిధ రకాల వస్త్రాలు సరసమైన ధరలకు విక్రయించడతాయి పోతే, మిల్లులో తయారు చేసే నాణ్యమైన రకాల వస్త్రాల విషయంలో ప్రభుత్వం ఎట్టి ప్రమేయమూ పెట్టుకోకూడదు, ఆ యా మిల్లులు ప్రత్యేకంగా నాణ్యమైన రకాలను తయారు చేసుకొని, తమఇష్టం వచ్చిన ధర నిర్ణయించుకొంటాయి ఈరకాలకు ధనవంతులే కొంటాడు గనుక ఇవి ప్రభుత్వ ప్రమేయం లేని, క్రమబద్ధం కాని మార్కెట్‌గా ఉంటుంది

బయటి మిల్లు యజమానులు చేసిన ఈ ప్రతిపాదనపట్ల ముఖ్య మంత్రుల సమావేశం సమముఖభావం కల్గిఉండవచ్చునని తెలుస్తుంది. అంతేకాక ఈ రెండు మార్కెట్ల పద్ధతి కొత్తదికూడా కాదు ఇదివరకే బొగ్గు, ఉక్కు తదితర పారిశ్రామిక వస్తువుల అమ్మకం విషయంలో ఈ పద్ధతిని అమలు జరిపి చూస్తున్నారు.

ప్రణాళిక సంఘం ఆలోచనకుకూడా ఇది సన్నిహితంగా ఉంది.

దీనివలనే అహార ధాన్యాల విక్రయంలో కూడా పాక్షికమైన రేషనింగు ఎత్తివేసి ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చకు పెట్టడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

ఉక్కు, బొగ్గు మున్నగునవి నంపకం చేయడంలో వచ్చే అసమతాన్ని పురస్కరించుకొని అహార ధాన్యాలు పాక్షికంగా క్రమబద్ధం చేయబడిన హార్కెట్టుకు

విజయవాడలో ప్రశాంత పరిస్థితి

పోలీసు దర్యాప్తు కొనసాగింపు

విజయవాడ, జూన్ 17

నిన్న ఈరోజు విజయవాడ పట్టణంలో ఏ దుర్ఘటనలు జరగక పోవటంతో నగరంలో పరిస్థితి మరికొంత మెరుగయినట్లు కన్పిస్తున్నది

ఈరోజు కూడా ఆకాశం మేఘావృతమయి వుండటం రాత్రి చినుకులు పడటంవల్ల ప్రమాద భయం మరికొంత తగ్గినట్లు భావిస్తున్నారు.

ఈ రోజు నగరం సామానులుబహిరంగ ప్రదేశాలలో వుంచుకొని కాపలాకాస్తున్న దృశ్యాలు లేవు

శాసనసభ్యులు శ్రీ తమ్మిన పోతరాజు, పోటీపార్టీ నాయకులు శ్రీ మోటూరి హనుమంతరావువగైరాలు బెయిల్ పిటిషన్ పెటినట్లు దానిపై రేపు తీర్పు ఇవ్వనున్నట్లు తెలుస్తుంది

మొన్న రాత్రి కాపాలాదారును పొంచివుండి కొట్టిన నిమ్మతోట ప్రాంతాన్ని ఈ రోజు పోలీస్ సిబ్బందివచ్చి సోదా చేసింది. వారి వెంట కొంతమంది పత్రికా ప్రతినిధులుకూడా వున్నారు.

పట్టణంలో కొంతమంది ఇళ్ళను సోదా చేస్తున్నట్లు, అనుమానితులను పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళి ప్రశ్నిస్తున్నట్లు పేటలలో చెప్పుకుంటున్నారు

రాత్రికూడా ప్రతిచోటా కాపలాలు కొనసాగాయి నగరంలో ఎక్కడ చూచినా పౌరదుస్తులలోవున్న పోలీసు ఉద్యోగులు కన్పిస్తున్నారు. నేరస్తులను పట్టుకోవటంకోసం దర్యాప్తు చురుగ్గా కొనసాగుతున్నది. దర్యాప్తు పూర్తయ్యేవరకు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఇక్కడే వుంటారని తెలుస్తున్నది. (ని వి)

ప్రధాని ఢిల్లీఆగమనం

న్యూఢిల్లీ, జూన్ 17

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఒకరోజు వార్ధాలో గడిపిన తరువాత తిరిగి నేడు ఢిల్లీ చేరుకున్నారు.

విద్యారంగంలో నెహ్రూ కృషి

గ్రంథ ప్రచురణకు ఉపాధ్యాయసంఘ నిర్ణయం

రాయపూర్, జూన్ 17

పండిత నెహ్రూ మన విద్యారంగాభివృద్ధికి చేసిన కృషిని వివరించే ఒక గ్రంథాన్ని ప్రచురించాలని నిన్న ఇక్కడ సమావేశమైన అఖిల భారత ఉపాధ్యాయసమాఖ్య కార్యవర్గం తీర్మానించింది.

విజయనగరం ప్రెస్ కార్మికులకు పరిహారం

విజయనగరం శ్రీ వేదవ్యాస ప్రింటింగ్ ప్రెస్ యిటీలకు అమ్మివేస్తూవున్న సందర్భంలో 11 మంది కార్మికులకు సర్వీసు నిమిత్తం రావలసిన దూ॥ 1 238 ఐ చెల్లించనిచో, రెండవ నర్సింగ్ లేదు అపీసులో యిన్వెస్టిగేటు శ్రీ జ్వాలా హుప్పేన్ కార్మిక నాయకులు. శ్రీ డి. మృత్యుంజయరావు, యూనియన్ కార్యదర్శి శ్రీ మోటూరి అప్పారావుగారి సమక్షంలో ఈ మొత్తం చెల్లించబడింది. (వి వి)

ఉద్యోగ విరమణ వయస్సు తగ్గింపు

మధ్యప్రదేశ్ ప్రభుత్వపు ఆలోచన

భోపాల్ జూన్ 18

తమ రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగులు ఉద్యోగాన్ని విరమించవలసిన వయస్సును 55 సంవత్సరాలకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం తగ్గించవచ్చునని తెలుస్తోంది

శాసనసభ్యులు అడుగుతూండడంలో నడవాలనే ఉద్దేశ్యంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయస్సును 55 నుండి 58 మధ్య పెంచింది

కాని రాష్ట్ర ప్రభుత్వం మరల ఆ విషయాన్నిగురించి పునరాలోచన చేయడం ప్రారంభించింది.

కోర్టు ధిక్కరణకు జిల్లా మేజిస్ట్రేటుకు హైకోర్టు శిక్ష

కలకత్తా జూన్ 18

నాడియా సెషన్స్ జడ్జి తీర్పును ఉల్లంఘించినందుకు తన్నాకోర్టు ధిక్కరణనేరం క్రింద నాడియా జిల్లా మేజిస్ట్రేటు ప్రస్తుతం ముర్షిదాబాద్ జిల్లా మేజిస్ట్రేటు అయిన దేవభరణ్ బెనర్జీకి కలకత్తా హైకోర్టు శిక్షవిధించింది.

ఆయనతోపాటు నాడియా అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేటుకు ఇన్‌స్పెక్టరు మెజిస్ట్రేటుకూడా హైకోర్టు శిక్షించింది

200 రూపాయలు జుర్మానాగానీ, ఒకనెల సాధారణ శిక్షగానీ అనుభవించాలని హైకోర్టన్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

సజీవ సమాధిభయం

ఒక టర్కిష్ వృద్ధుని పీడిస్తున్న విచిత్రమానసికస్థితి

ఇస్తాంబుల్ జూన్ 17

తాను చనిపోయానని పొరబడుతూ తనను సమాధి చేస్తారనీ, తాను బతికి గోరీలో పేర్కొని పుక్కిరి బిక్కిరై పోతాననే విచిత్రమైన ఒక భయం యిక్కడ ఒకవృద్ధుణ్ణి ఎట్టి పీడిస్తూవుంది.

ఇతను వృత్తిరీత్యా గడియారాల మరమత్తుదారు. వయస్సు 74 సంవత్సరాలు

ఇలాంటి ప్రమాదం జరగకుండా వుండేందుకు అతను అనేక జాగ్రత్తలు తీసుకొంటున్నాడు.

ప్రమాదవశాత్త

విశాలాంధ్ర

కైరాన్ నిష్క్రమణ

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ తన పదవికి ఇప్పటికైనా రాజీనామా ఇచ్చి పందుకునంతృప్తి చెందనివారుండరు

తన పదవిని దుర్వినియోగపరచి, కైరాన్, అతని కుటుంబ సభ్యులు, అక్రమంగా ధనసంపాదన చేశారనే ఆరోపణలు చాలాకాలంగా వినవస్తున్నాయి.

ఈఆరోపణలను విచారించేందుకు నియమితమైన దాస్ కమిషన్ నివేదిక, తన చేతికందిన వెంటనే కైరాన్ రాజీనామా చేశాడు.

కైరాన్‌పై చేయబడిన 32 ఆరోపణలలో రెండు ఆరోపణలకు కొంత ఆధారమున్నాయని, ఈ రెండూ కొంత బలమైన ఆరోపణలనీ, ఈ కమిషన్ పేర్కొనట్లు తెలుస్తున్నది.

కాని దాస్ కమిషన్ నివేదిక వెల్లడైనే కాని, కైరాన్‌పై ఆరోపణ లెలాంటివో, వాటిపై దాస్ కమిషన్ ఏ అభిప్రాయానికి వచ్చిందో ప్రజలు పూర్తిగా గ్రహించటానికి వీలుపడదు. కనుక దాస్ కమిషన్ నివేదికను వెంటనే ప్రచురించటం అవసరం.

కైరాన్ ఎలాగో రాజీనామా ఇచ్చారు కనుక ఇక, దాస్ కమిషన్ నివేదిక ప్రచురించకపోయినా, ఫరవాలేదనే ధోరణిలో ప్రధాని శాస్త్రి వ్యాఖ్యానించారు. ఈ ధోరణి సరికాదు.

కేంద్ర ప్రభుత్వం, ఎన్నో వీంక్లుగా, ఇస్తున్న మద్దతువల్లకాక పోతే, కైరాన్ ఏనాడో రాజీనామా ఇచ్చి ఉండేవాడు. మతవిద్వేషాలు తీవ్రంగా ఉన్నసరిహద్దు రాష్ట్రమైన పంజాబ్‌లో కైరాన్ స్థిరమయిన ప్రభుత్వాన్ని ఏర్పరచగలిగాడనే వాదనతో కైరాన్ అవినీతిచర్యలపట్ల కేంద్ర ప్రభుత్వం ఉపేక్షాభావం వహిస్తూ వచ్చింది.

1956 నుండి నేటివరకు కైరాన్ పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాటినుండి ఆయనపై ఎన్నో ఆరోపణలున్నాయి.

ఈ ఆరోపణలను విచారించేందుకు 1958 లో ఆనాటి కాంగ్రెసు అధ్యక్షుడు ఒక విచారణ సంఘాన్ని నియమించాడు కాని ఆ విచారణ సంఘంవల్ల ఎట్టి ఫలితాలు కలగలేదు కైరాన్‌పై ఆరోపణలు వేటినీ ఆ సంఘం నిరూపించలేదు కైరాన్ అవినీతి చర్యలు ఆగిపోనూలేదు.

కైరాన్ అధికార దుర్వినియోగానికి బలిమైన ఒక డాక్టరు ఉదంతంపై హైకోర్టు పంజాబ్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శన చేసింది ఆ విమర్శ పరోక్షంగా కైరాన్‌కే వర్తిస్తుంది ఐనా ఆనాడు కైరాన్ రాజీనామాచేయలేదు ప్రధాని శాస్త్రి చెబుతున్నట్లు 'బాలా సున్నిత మనస్తత్వంగల ముఖ్యమంత్రులలో కైరాన్' ఒకడై ఉంటే, ఆనాడే రాజీనామా చేసిఉండవలసిందిగదా!

చిట్టచివరకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి దాస్ అధ్యక్షతన కమిషన్ ఏర్పడి, సుదీర్ఘ పరిశీలన ఫలితంగా కైరాన్‌పై కొన్ని ఆరోపణలకైనా ఆధారాలున్నవని పేర్కొనటంతో విధిలేక కైరాన్ రాజీనామా ఇచ్చాడు.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇస్తూనే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించటానికి తన తథ్యం తరంలేదని శ్రీ కైరాన్ ప్రకటించటం గమనార్హం.

విధిలేక తన పదవికి కైరాన్ రాజీనామా ఇచ్చాడనీ, ఇకముందు ఏర్పడే పంజాబ్ ప్రభుత్వాన్ని తన పలుకుబడి క్రింద ఉంచుకోవాలని నేటికి యోచిస్తున్నాడనీ ఈ ప్రకటన స్పష్టం చేస్తున్నది ఈ ధోరణి గర్హనీయం. శ్రీ కైరాన్‌లో పదవీ కాంక్ష పరాకాష్ఠను అందుకున్నదనటానికి ఇది నిదర్శనం.

కైరాన్ రాజీనామా కార్తె పెట్టి వెంటనే అతని కుటుంబ సభ్యుల ఇండ్లకు పంజాబ్ ప్రభుత్వం పోలీసు కాపలా ఏర్పరచిందంటే ప్రజల ఆగ్రహం కైరాన్ కుటుంబంపై ఎంతగా ఉందో బోధపడుతుంది.

కైరాన్ ఉదంతం కేవలం ఒక ప్రత్యేక ఘటన కాదు. కాంగ్రెసు ముఖ్య మంత్రులలోనూ, ఇతర మంత్రులలోనూపదవీదుర్వినియోగం ద్వారా విపరీతంగా ధనం ఆర్జించిన వారు. పెక్కుమంది వున్నారు అవినీతి ఆరోపణలకు గురైనవారూ ఉన్నారు

మంత్రులు తమ ఆస్తిపాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ప్రకటిస్తూ ఉండాలని పార్లమెంటులో అనేక సందర్భాల్లోసభ్యులు కోరి ఉన్నారు అయినా ప్రభుత్వం అందుకు సమ్మతించలేదు

అవినీతి నిరోధానికి ప్రత్యేక చర్యలు తీసుకోగలనని హోంమంత్రి నందా ప్రకటించారు ఇందుకుగాను సదాచారసమితి పేరుతో ఒకసంస్థను ఏర్పరిచారు.

ప్రజలయోగక్షేమాలకు బాధ్యులైన మంత్రుల నిజాయితీపై ప్రజలకు విశ్వాసం ఏర్పడటం, ప్రజాస్వామ్య పటిష్టతకు అత్యవసరం ప్రజల జాగరూకతే ప్రజాస్వామ్యానికి పరిరక్షకనుక పరిపాలకుల పౌర జీవితానికి సంబంధించిన సమాచారం యావత్తూ ప్రజలకు తెలిసి ఉండడం అత్యవసరం.

కనుక అవినీతి, లంచగొండితనం వంటి ఆరోపణకు గురైన మంత్రులపై ఖచ్చితమైన, నిష్పాక్షికమైన విచారణ సంఘాలను నియమించటమూ విచారణ సంఘాల నివేదికలను బహిర్గతం చేయటమూ అవసరం.

కైరాన్ నిష్క్రమణతో ఈ ఉదంతం ముగినిపోయినట్లు ఎంచక, ప్రధాని శాస్త్రి, దాస్ కమిషన్ నివేదికను ప్రచురించాలని కోరుతున్నాము.

ప్రపంచ వాణిజ్య మహాసభ పరిసమాప్తి

తమ అవసరాలను తీర్చే నిర్ణయాలేమీ జరగలేదని 75 బడుగుదేశాల సంయుక్త ప్రకటన

జెనీవా, జూన్ 16

గత మూడు నెలలుగా ఇక్కడ జరుగుతున్న ప్రపంచ వాణిజ్య మహాసభ నేటితో ముగిసింది ఈ సభలో మొత్తం 119 దేశాలు పాల్గొన్నాయి ఇందులో పారిశ్రామికంగా అభివృద్ధి పొందిన దేశాలు 44. బడుగు దేశాలు 75 ఉన్నాయి ఈ బడుగు దేశాలన్నీ కలిసి నేడు ఒక ప్రకటన చేస్తూ ఈ మహాసభ తమ దేశాల అవసరాలకు అనుగుణ్యంగా ఏ నిర్ణయాలూ చేయలేకపోయిందని అన్నారు

వర్ధమానదేశాల సంయుక్త ప్రకటన ఈ విధంగాఉంది

ఒక నూతన వాణిజ్య విధానాన్ని అంతర్జాతీయంగా ఆమోదించడానికి ఇదొక ప్రాథమిక సోపానంగా మాత్రమే తోడ్పడుతు దని భవిష్యత్తులో గణనీయమైన అభివృద్ధికి ఇది పునాదిగా ఉంటుందని ఆశిస్తున్నాం

అంతర్జాతీయ రంగంలో సహకార కృషి అవసరమని గుర్తిస్తున్నాము.

బడుగు దేశాల ప్రజల జీవన ప్రమాణాలను హెచ్చించడానికి ఈనాడు కృషి జరుగుతూంది ఇందుకు లైటనిస్థితులు చాలా అననుకూలంగా ఉంటున్నాయి అంతర్జాతీయ సహకారం ఈ దేశాలకు అవసరం.

బడుగు దేశాలలో అభివృద్ధిని త్వరితంచేసే విధంగా ఒక నూతనప్రాతిపదికపై అంతర్జాతీయ వాణిజ్యం జరగాలి అందుకు ఒక యుక్రాంగాన్ని కూడా రూపొందించాలి ఇందుకు బడుగు దేశాల ఐక్యకృషి అవసరం"

చివర జరిగిన విస్తృత సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి ఎడ్వర్డు హాండ్ ముగింపు వుపన్యాసం చేస్తూ కొన్ని విధాలుగా తమ సహాయం ఉంటుందని ప్రకటించారు.

(1) సాంకేతిక సహాయాన్ని హెచ్చించే నిమిత్తం ఐరాస ప్రత్యేక నిధికి బ్రిటన్ తన సహాయం హెచ్చించుతుంది. 1965 లో సాంకేతిక సహాయ కార్యక్రమాలను కూడా హెచ్చించుతుంది. (2) ఇతర ఎగ్రిమదేశాలతో కలిసి పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం ఐరాస బడ్జెట్‌ను పెంచడానికి తోడ్పడుతుంది (3) తగినసమయంలో అభివృద్ధి బ్యాంకుకు పెట్టుబడిసహాయంచేస్తుంది (ఈ బ్యాంకు ఇంకా పని ప్రారంభించలేదు.) (4) అమెరికాలో బ్యాంకులతోసహా వివిధ ప్రాంతీయ బ్యాంకులకు సహాయంచేసే విషయం పరిశీలించుతుంది.

'వాణిజ్యాభివృద్ధి బోర్డు' అనే పేరుతో ఒక శాశ్వతమైన ఐరాస సంస్థను ఏర్పరచడానికి సభవారు నిర్ణయం చేశారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌పై అబ్దుల్లా అభిమానం

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణకోసం ఆందోళన చేస్తున్న సంస్థ

శ్రీనగర్, జూన్ 17

"కాశ్మీర్‌లోని ప్లెబిసైట్ ఫ్రంట్ (జనవాక్య సేకరణసమస్యపై ఆందోళనకోసం యేర్పడిన సంస్థ)ఒక్కటే కాశ్మీర్ ప్రజలకు వాస్తవంగా ప్రాతినిధ్యం వహించే రాజకీయసంస్థ అంటూ అబ్దుల్లా విన్న ఒక బహిరంగసభలో చెప్పాడు. ప్రవక్త పవిత్ర అవశేషం అదృశ్యమైన సందర్భంలో యేర్పడిన కమిటీ కార్యాలికమైనది మాత్రమే. అందుకని అది రాష్ట్ర రాజకీయాల్లో తలదూర్చడం తగదని ఆయన అన్నారు. ఆకమిటీ క్రమంగావిచ్ఛిన్నకరళక్తులు హస్తగత మౌతున్నదని కూడా ఆయన విమర్శించారు.

తాను ప్లెబిసైట్ ఫ్రంట్‌నే సమర్థిస్తూ వున్నానని, బతికే తాను అందులో సభ్యుణ్ణి కానని గూడా ఆయన చెప్పుకొన్నాడు.

మరో జెనీవా మహాసభకు విజ్ఞప్తి

గ్రాస్సీ, జూన్ 16

"కాంబోడియా తటస్థతను మన్నించేటందుకు జెనీవా రాజ్యాలను తక్షణం సమావేశ పరచవలసిందిగా కోరుతున్నానని కాంబోడియా రాజ్యాధిపతి శ్రీ నరోదమ్ సిహనౌక్ నేడిక్కడ ప్రకటన చేశారు.

దక్షిణఫ్రాన్సులోని గ్రాస్సీలో ఒక క్లినిక్‌లో ఆయన వైద్యసేవ పొందుతున్నారు అట్టి సమావేశం జరిపించవలసిందిగా కోరుతూ గత వారాంతంలో ఆయన ఆర్ ఏ బట్లర్, ఆండ్రీ గ్రోమికోలకు వ్రాశారు. గత జెనీవా మహాసభకు సోవియట్, బ్రిటన్‌లు అధ్యక్షవర్గంగా పనిచేశాయి. వారికేగాక ఐరాస కార్యదర్శి యుథాంట్‌కు కూడా వ్రాశారు.

1954 లో ఇండో చైనా సమస్యపై జెనీవాలో సమావేశం జరిపిన 14 రాజ్యాలూ నూతనంగా పునస్సమావేశం జరపాలని కోరాయి. ఈ సమావేశంలో భాగస్వాములుగా, అమెరికాలు పాల్గొనితీరవలసిన అవసరం లేదన్నారు.

జూన్ 10 న అమెరికన్ దక్షిణ వియత్నాం సైన్య విమానాలు కాంబోడియా గ్రామంపై దాడి చేశాయని శ్రీ సిహనౌక్ అన్నారు

కాంబోడియా తటస్థతను కాపాడేటందుకై అంతర్జాతీయ సమావేశాన్ని కాంబోడియా, ప్రధాని కోరడమూ, అమెరికా, దక్షిణ కొరియాలు అభ్యంతరం పెట్టడమూ జరిగింది.

రిపోనీ నిందితులు కమ్యూనిస్టులేనట

జాతి విచ్ఛిన్నవాది వెర్వోర్డు ప్రకటన

కేప్‌టౌన్, జూన్ 16

రిపోనియా విధ్వంసకదర్యల కేసు తన ప్రభుత్వాన్ని కూల్చివేయడానికై కుట్రచేసినట్లు ధృవపరచాయనీ, దక్షిణాఫ్రికాకేగాక పాశ్చాత్య ప్రపంచానికంతకూ వ్యతిరేకంగా తయారుచేసిన కమ్యూనిస్టుల పథకం" అనీ దక్షిణాఫ్రికా ప్రధాని హెన్రిక్ వెర్వోర్డ్ నేడొక ప్రకటనచేశారు.

ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు నాయకుడు నెల్సన్ మండేలా, ఆయనతో రిపోనియా కేసులో శిక్షఅయిన మరి ఏడుగురూ "కమ్యూనిస్టు కుట్రదార్లే"- అని వెర్వోర్డు అన్నారు.

"అమెరికాలో పట్టుకొని చంపేసిన గూఢచారులు, బ్రిటన్‌లోనూ తదితర దేశాల్లోనూ పట్టుకొని శిక్షించిన కమ్యూనిస్టు గూఢచారులు అందరి లాంటి వాళ్ళేనీళ్ళును." -అన్నాడు వెర్వోర్డు

అసెంబ్లీ దిగువసభలో మాట్లాడుతూ వెర్వోర్డు - 'సమాజానికి వ్యతిరేకంగా, పాశ్చాత్యదేశాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పాగిస్తున్న నేరాల నిక్కడ ఎదుర్కోవలసి వచ్చింది.'-అన్నారు.

పింప్రీ సమ్మెదారులకు కంపెనీ బెదిరింపు

పూనా జూన్ 17

తమ వేతనాలకు సంబంధించిన కోర్కెల కోసం సమ్మెచేస్తున్న ప్రభుత్వ ఔషధాల ఫ్యాక్టరీ (పింప్రీ) కార్మికులను వెంటనే సమ్మె విరమించి పనుల్లోనికి తిరిగి రావలసిందిగా హెచ్చరిస్తూ, కంపెనీ నిర్వాహకులు నిన్న ఒక ప్రకటన చేశారు.

మేనేజిమెంటు చేస్తున్న యీ బెదిరింపుకు పనివారు లొంగే సమస్యేలేదనీ, సమ్మె కొనసాగుతూవుందనీ, కార్మిక యూనియన్ ప్రతినిధి ఒకరు ఒక పత్రికా ప్రకటన చేశారు.

నిన్న సాయంత్రం కార్మికుల బహిరంగ సభ జరిగింది. ఈ సభలో వివిధపక్షాల కార్మిక నాయకులు ప్రసంగించారు.

పంజాబ్ మాజీ గవర్నరు శ్రీ యన్ వి గాడ్గిల్ యీ సభకు అధ్యక్షత వహించారు సమ్మెకు దారితీసిన పరిస్థితిని దురదృష్టకరమని చెబుతూ తమకు జరిగిన అన్యాయాన్ని ప్రతిపటిచేలందుకు కార్మికులు సమ్మె చేయడాన్ని ఆయన సమర్థించారు.

పారిశ్రామిక ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పును ఖాతరుచేయనందుకు ఆయన కంపెనీ నిర్వాహకులను విమర్శించారు

ఈ సమ్మెకు బాధ్యత వహించవలసిన వారు న్యాయంగా కంపెనీ ఉన్నతాధికారులు అందుకని ప్రభావ్యవస్థ నష్టమైనందుకు వారి జీతాలనుండి నష్టపరిహారం రాబట్టడం సబబని ఆయన అన్నారు

దేశం మొత్తంపై ఆహారసమస్యను ప్రస్తావించి, యీ విషయంలో ప్రభుత్వ వైఖరి సమూలంగా మారకపోతే దేశంలో అలనాటి బెంగాల్ క్షామంవంటి పరిస్థితులు సంభవించవచ్చని ఆయన అన్నారు.

వెనుకబడిన దేశాల విద్యా పథకాలకు సర్వ ప్రాధాన్యత

న్యూఢిల్లీ జూన్ 16

అభివృద్ధి పొందుతున్న దేశాలలో విద్యకూ పాంతికత, విజ్ఞాన శాస్త్రబోధకూచేసే సహాయ కార్యక్రమాలకు సర్వ ప్రాధాన్యం ఇవ్వాలని యునెస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గానైజేషన్)ను కోరింది.

• 1965 - 66 సంవత్సరంలో యునెస్కో బడ్జెటూ, కార్యక్రమ సూచీలపై చర్చలో భారతదేశం కొన్ని సంహాలు, సూచనలు ఇచ్చింది ఈ సమావేశం యునెస్కో సమావేశాలలో 67 వది. ఈ నెల ప్రారంభంలో ముగిసింది.

విజయవాడలో తమిళ స్కూలు స్థాపకులు శ్రీ ఎస్. యస్. రామస్వామి నాడార్ 18 వ తేదీన మరణించారు.

సవరణ

విశాలాంధ్రలో 11 వ తేదీన ప్రచురించిన టి.యస్. యల్ పి వరికి వదిలాలలో, "సీనియర్ జేస్ గ్రేడ్ (1958 స్కీము) పెయిడ్‌తో (ఆంధ్ర ప్రాంతం)' శీర్షిక క్రింద కృతార్థులైన విద్యార్థులు 2722 23, 33 అని పొరపాటున వచ్చింది. 2722 నుండి 33 వరకు అని పై సంఖ్యలను చదువుకోవాలి. ఈ పొరపాటుకు చింతించుచున్నాం సం)

వాణిజ్యసంస్థ కార్యవర్గానికి భారతదేశం ఎన్నిక

జెనీవా, జూన్ 15

ప్రపంచ ట్రేడ్‌యూనియన్ మహాసభ కార్యవర్గబోర్డుకు భారతదేశాన్ని ఆసియా గ్రూపు ఏకగ్రీవంగా ఎన్నుకొంది

55 దేశాలతో కూడిన కార్యవర్గబోర్డును ఏర్పాటు చేయటానికి మహాసభ ఆమోదించినది

పిలిప్పీన్స్, పాకిస్తాన్ సింహళం ఆస్ట్రేలియా, ఇండోనేషియా, ఇరాన్, ఇరాక్, లెబనాన్, దేశాలుకూడ ఈ కార్యవర్గబోర్డుకు ఎన్నుకోబడ్డాయి యుగోస్లావియా భాగోళికంగా యూరోప్‌లో ఉన్నప్పటికీ ఆసియాగ్రూపులోనే చేర్చబడింది, ఆ దేశంకూడ ఎన్నుకొనబడింది.

సాల్వడార్, హొండురాస్, ఈక్వెడార్, బొలీవియా, చిలీ, ఉరుగ్వే, అర్జెంటైనా, బ్రెజిల్, మెక్సికోదేశాలు దక్షిణ అమెరికా దేశాల ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డాయి ఆఫ్రికా గ్రూపు ఎన్నికలు తరువాత ప్రకటించబడుతాయి.

సంస్థ యంత్రాంగాన్ని ఏర్పాటుచేయకోన్నట్లయితే మహాసభ ద్వారా జరిపిన కృషి అంతా వృథా అవుతుందని అన్ని దేశాలకు ముఖ్యంగా పారిశ్రామిక దేశాలకు శ్రీ మనుభాయిషా తైన్సూనిన, ప్రెసిడ్ విజ్ఞప్తి చేసారు

ఇష్టాగోష్ఠి సంభాషణలలో ఈ క్రింది రాజీ పథకాన్ని రూపొందించారు. (1) సంప్రదింపులకు ప్రత్యేక యంత్రాంగం (2) ఐరాస ప్రణాళికలో చెప్పినట్లుగా ఒకదేశానికి ఒక ఓటు (3) సాధారణ పద్ధతిలోనే నిర్ణయాలన్నీ ఓటింగ్‌కు పెట్టబడతాయి కార్యవర్గ బోర్డులో మెజారిటీ, మహాసభలో అయితే మూడింట రెండువంతులు ఓట్లు రావాలి

ప్రపంచవాణిజ్యమహాసభలో పాల్గొంటున్న 53 ఆఫ్రికాదేశాలు ప్రపంచ వాణిజ్య సమితికి 12దేశాలనుఎన్నుకున్నాయి. అవిఘనా గినియా నైజీరియా, మాలీ, దహోమీ, టాంగనీకా జాంజిబార్, ఇథోపియా, ట్యునీషియా, కాంగో, మెరగాస్కర్, కామరూన్.

ఆసియా ఆఫ్రిక ఆర్థిక మహాసభ

ప్రపంచ వాణిజ్యసభ ఇంకా ముగిసనందున నేటిరాత్రి ప్రారంభం కావలసిన ఆసియా ఆఫ్రికా ఆర్థిక మహాసభ రేపటికి వాయిదా పడింది.

లైబీరియా ప్రతినిధివర నాయకుడు రోమియో హార్టన్ మహాసభ అధ్యక్షుడుగా ఎన్నుకోబడవచ్చునని తెలుస్తూంది.

సైప్రస్‌లో ఐరాస దళాల ఉనికి

మరో మూడునెలలు పొడిగించాలని యూథాంట్ విజ్ఞప్తి

ఐరాస, జూన్ 16

సెప్టెంబరు 27 వరకూ మరో మూడు నెలలకాలం సైప్రస్‌లో ఐ.రా.స. శాంతి రక్షణాధికారాన్ని పొడిగించవలసిందిగా భద్రతాసంఘాన్ని యుథాంట్ కోరారు.

ఈనాటివరకు తీసుకొన్న చర్యల వివరికను ఇస్తూ ఆయన ఆ అధికారాన్ని కాలపరిమితిలేకుండా ఇవ్వడం సముచితమనీ, అయినా అమలుజరపడం ముఖ్యంగా ఆర్థిక సమస్యమీద ఇంచుమించు అసంభవమనీ అన్నారు.

సైన్యాలనూ దళాలనూ సరఫరా చేస్తున్న దేశాల ప్రతినిధులతోనూ, సమితి సభ్యులతోనూ, కూడ తానుమాట్లాడినట్లూ, సైన్యాలను పంపినవారు ఆదిగితే, వారిఖర్చులుకూడా యిస్తారని సూచించినట్లూ యూథాంట్ చెప్పాడు

సైప్రస్‌నుంచి బ్రిటిషుదళాలను తొలగించవలసిదిగా సైప్రస్ ప్రభుత్వం కోరిందంటూ వారం క్రితం వచ్చిన వార్తనుగురించి ఆయన ఏమీ చెప్పలేదు, అక్కడున్న ఐ.రా.స. సేనలలో పెద్ద భాగం బ్రిటిషు సైన్యమే.

అమెరికాలో డెమోక్రటిక్‌పార్టీ ఈసారి ఎన్నికల్లో గెలుపొందగలదని ప్రాథా పత్రిక వ్రాసింది.

కైరాన్ అనుచరులను కీలక స్థానాలకు దూరంగావుంచాలి

పంజాబు శాసనసభ మాజీ స్పీకర్ హెచ్చరిక

న్యూఢిల్లీ జూన్ 16

శ్రీ కైరాన్‌ను పదవినుండి తొలగించడం మొదటి దశ్యేనసీ, పంజాబు రాష్ట్రంలో పూర్తిగా నూతన వ్యవస్థను నెలకొల్పే విషయంలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం జాగరూకతతో వ్యవహరించవలసి వుందని పంజాబు శాసనసభ మాజీస్పీకర్ శ్రీ ప్రబోధ్‌చంద్ర నేడిక్కడ ఒక ప్రకటనలో అన్నారు.

కైరాన్‌చేసిన పొరబాటులేనూ, అవకతవక వ్యవహారాలతోనూ సంబంధమున్న ఎవరినీ ఇకముందు కీలకస్థానాల్లోగాని ఉన్నత పదవుల్లోగాని వుంచరాదని, వారిని దూరంగా వుంచాలని శ్రీ ప్రబోధ్‌చంద్ర అన్నారు కైరాన్ అనుచరులను ప్రభుత్వ వ్యవస్థకు దాలా దూరంలో వుంచడం అవసరం.

కైరాన్ తరువాత ముఖ్యమంత్రి ఎవరవ్వాలన్న సమస్యను పూర్తిగా రాష్ట్రశాసనసభలోని కాంగ్రెస్ పార్టీకి వదలి వేయాలంటూ కైరాన్ అనుచరులు చేస్తున్న వాదనలను ఖండిస్తూ శ్రీ ప్రబోధ్‌చంద్ర యీలా అన్నారు:

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి పంజాబులో కాంగ్రెసు అధిష్ఠాన వర్గంపైననే పూర్తి విశ్వాసం వుంటూ వచ్చింది శ్రీ కైరాన్ తాను అధికారంలోవున్న ఎనిమిది సంవత్సరాలలో కూడా ముఖ్యమైన సమస్యలన్నింటపైనా కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆదేశానుసారమే నిర్ణయాలను చేస్తూ వచ్చారు మరి యిప్పుడు పార్టీ నాయకుణ్ణే శాసనసభా పార్టీయే ఎన్నుకోవాలని ఆయన అనుచరులు ఎలా అనగలుగుతున్నారు?

గత వారంలోనే ప్రధాన మంత్రిని కాంగ్రెసు అధిష్ఠానవర్గం సలహా సంప్రదించి పిక్కగ్రీవంగా ఎన్నుకొన్నందున దేశమూ యావత్తువంచూ హర్షం వెలిబుచ్చింది.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ అనుసరించిన ఉత్తమమార్గాన్నే పంజాబుశాసనసభా కాంగ్రెస్ పార్టీకూడా అనుసరించడం సముచితంగా వుంటుంది.

నార్వే తీర్మానానికి ఆఫ్రికన్ రాజ్యాల వ్యతిరేకత

జాతివిచక్షణ వ్యతిరేక పోరాటాన్ని దాటువేస్తుందని విమర్శ

ఐరాస, జూన్ 16

ఈ నెలాఖరు లోపున దక్షిణాఫ్రికాకు చెందిన అన్ని జాతులవారితో జాతీయ సదస్సు జరిపేటందుకు వ్యవధి విస్తూ నేటి రాత్రి భద్రతాసంఘంలో నార్వే ప్రతినిధి తీర్మానం ప్రవేశపెట్టారు.

పాంతికత విషయాలనూ, కార్యాచరణ రూపాలనూ పరిశీలించి ఐరాస ప్రణాళిక ప్రకారం భద్రతా సంఘం అవసరమైన చర్యలు ఏమి తీసుకొంటే వుపయోగం? ఏవి తీసుకోగలం- అనే విషయాలను సూచించేటందుకు నిపుణుల నియామకాన్ని ఆ తీర్మానం ప్రతిపాదిస్తూంది.

అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ తీర్మానాన్ని, పరిశీలన ప్రతిపాదనను వెంటనే అంగీకరించారు. అయితే, దక్షిణాఫ్రికాపై నిర్బంధాలూ, ఇతర నిర్బంధ చర్యలూ ఉపయోగించడాన్ని తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తూనే ఉంటుం దన్నారు.

తీర్మానాన్ని ఏడుదేశాలు నార్వే, బిలిరియా ట్యునీషియా, సిర్రాలియోనే, మడగాస్కర్, బనరీస్టు, మొరాకోలు బలపరుస్తాయని భావిస్తున్నారు. నాలుగుదేశాలు తటస్థంగా వానిలో రెండు - బ్రిటన్, అమెరికాలు తమ భవిష్యత్తులో కూడా ఆర్థిక నిర్బంధాలు తలపెట్టరాదంటున్నాయి. మరో రెండు - సోవియట్-జెకోస్లోవాకియాలు - ఈ తీర్మానం జాతివ్యతిరేక పోరాటాన్ని వెనక్కి నెట్టుతుందని భావిస్తున్నాయి.

భద్రతాసంఘం దర్శలకు హాజరయిన ఇండియా, ఇండోనేషియా, పాకిస్తాన్‌లను నార్వే సంప్రదించనేలేదని బాధపడుతూంది.

భద్రతాసంఘ సమావేశానికి విచ్చేసివున్న ఆఫ్రికా దేశాలు తీర్మానం మాట విని చాలా వుద్వేకం ప్రకటించాయి. తీర్మానానికి ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధులు ఆమోదించడం అంటే, అడ్డిస్ అబాబాలో జరిగిన ఆఫ్రికనాయక సమావేశ ఆదేశాలను, లాగోస్‌లో జరిగిన ఆఫ్రికా రాజ్యాల విదేశాంగ మంత్రుల సభ ఆదేశాలనూ ధిక్కరించడమేనన్నారు

ఆఫ్రికను రాజ్యాల ప్రతినిధులు సమావేశమై తీర్మానంగురించి చర్చించాలనికోందరు కోరినట్లూ, జాతివ్యతిరేక విధానం గురించిభద్రతా సంఘంలో వాదించడానికై అడ్డిస్ అబాబా సమావేశం నిర్ణయించిన నాలుగుదేశాల ప్రతినిధులూ ఆ సూచనను వ్యతిరేకించినట్లూ తెలుస్తూంది.

ఆఫ్రికన్‌నేషనల్‌కాంగ్రెస్‌కార్యవర్గసభ్యుడు రాబర్ట్ ఆ సమావేశానికి ప్రేక్షకుడుగా వచ్చిన వ్యక్తి - ఈ తీర్మానం దక్షిణాఫ్రికామీద ఆర్థిక దిగ్బంధం సమస్యను ఒక ఏడాది వాయిదా వేయిస్తు దన్నారు.

ఆఫ్రకను రాజ్యాలవారు ఈ సమస్యపై ఏకాభిప్రాయం కలిగిలేరని తెలుస్తూంది ఆర్థిక నిర్బంధాలు ప్రయోగించకపోతే మానే నార్వే తీర్మానం ఆమోదింపబడ కూడదనే హెచ్చు మంది వాదం.

భద్రతాసంఘ సమావేశం అనంతరం మొరాకో, ఐవరీకోస్టు రాజ్యాల ప్రతినిధులు సోవియటు, జెక్ ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకొన ప్రయత్నించారు

వారు తమ ప్రభుత్వాలతో సంప్రతించవలసి వున్నదనీ ప్రస్తుతంవరకు తామతీర్మానాంశాల నామోదించలేమనీ చెప్పినట్లు తెలుస్తూంది.

మైసూరులో ద్రాక్ష సారా పరిశ్రమ

బెంగుళూరు, జూన్ 15

మైసూరు రాష్ట్రంలో నందే ద్రాక్షనుంచి సారాయం తయారుచేసే విషయంలో రాష్ట్ర ఎక్సైజ్ కమిషనరు సమీక్షించిస్తారని నేడు మైసూరు శాసనసభలో వ్యవసాయ శాఖామంత్రి కార్యదర్శి శ్రీ హెచ్. సి. బొరయ్య అన్నారు

ద్రాక్షసారా పరిశ్రమ స్థాపించడానికి అనుమతి కోరుతూ ఏడు దరఖాస్తులు వచ్చాయనీ, వానిని కమీషనరు పరిశీలిస్తారనీ ఆయన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు

రాష్ట్రంలో 8 వేల ఎకరాలలో ద్రాక్ష పండుతూంది.

మలేషియాపై టోకియో చర్చలు

టోక్యో జూన్ 16

మలేషియా-ఇండోనేషియాల మధ్య ఉన్న తగాదా పరిష్కారం కొరకు చేసే తీర్మానాలపై రెండు విధానాలను గురించి ఏషియా రాజ్యాలు నే డిక్కడ జనాంతికంగా పరిశీలించినట్లు తెలుస్తోంది.

ఈ రెండు విధానాల్లోనూ ఒకటి ఫిలిప్పీన్సు అధ్యక్షులు మకపాగల్ సూచించారు. ఆఫ్రో - ఆసియా దేశాలకు చెందిన సలుగురితో ఒక కమిటిని ఏర్పరచి, ఆ కమిటీ మధ్యవర్తిత్వానికిగాని లేదా రాయబారాల ద్వారాగాని యీ సమస్య పరిష్కారానికి పూనుకోవటం మకపాగల్ సూచన, రెండోది మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ సూచించారని తెలుస్తోంది. ప్రస్తుతం టోక్యోలో జరుగుతున్న ఉన్నతస్థాయి సమావేశ ప్రయత్నాలు విఫలమైతే యీ తగాదాసమస్యతో సంబంధానికి ఎంతో చాలని యీయన సూచన

మలేషియా ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, తగాదా పరిష్కారానికి ప్రస్తుతం జరుగుతున్న ఉన్నత స్థాయి సమావేశ ప్రయత్నాలు విఫలమైతే, ఆఫ్రో - ఆసియా కమిటీవలన ఉపయోగం ఉంటుందని నమ్మదగిన కారణం మలేషియాకు లేదని తెలియ జేశారు.

నేడు మలేషియా నాయకులు ఈ రెండు విధానాలలో దేనినైనా పరిశీలించినట్లు అధికారికంగా ధృవపడలేదు. అయితే, ఫిలిప్పీన్స్ పత్రికలు మకపాగల్ సూత్రాన్ని మాత్రం ప్రకటించాయి.

మలేషియాలోని బోర్నియో ప్రాంతంలోని గెరిల్లాలను వెనక్కు రమ్మని ఉత్తమిచ్చాలని పంపినట్లు ఇండోనేషియా విదేశాంగశాఖ ప్రకటించినదని హార్పోనో నేటి రాత్రి ఇచ్చిన తెలియజేశారు.

గెరిల్లాలు వెనక్కుతగ్గటంవలన ప్రతిష్ఠ తగ్గకుండాలని తమ ప్రభుత్వం ఆశిస్తే దని కూడా చెప్పారు.

మలేషియా డిప్యూటీ ప్రధాని, ఇండోనేషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో ఫిలిప్పీన్సు విదేశాంగమంత్రి మేరోమెన్‌డిస్ రేపు ఉదయం సమావేశం కాబోతున్నారు.

ఈ సమావేశం తరువాత ఇండోనేషియా అధ్యక్షులు సుకర్నో, ఫిలిప్పీన్సు అధ్యక్షులు మకపాగల్, మలేషియా ప్రధాన మంత్రి టుంకు అబ్దుల్ రహమాన్‌గార్ల సమావేశం జరుగుతుందని ఆశిస్తున్నామని కూడా ఆ ప్రతినిధి తెలియజేశారు. అయితే గెరిల్లాల తొలగింపు ప్రారంభమైన విషయం గురించి తమకేమీసమాచారంలేదని మలేషియా అధికారులు తెలియజేశారు.

మలేషియాలోని బోర్నియో ప్రాంతంనుండి గెరిల్లాలను వెనకకు పిలిపించి నప్పటికీ బోర

కైరాన్ కుటుంబీకుల ఆస్తికి పోలీస్ కావలా

ముఖ్యమంత్రి పదవికి ఆయన రాజీనామా యిచ్చినవెంటనే ప్రభుత్వ చర్య

అంబాలా, జూన్ 16

పంజాబు ముఖ్యమంత్రి పదవినుండి రాజీనామాయిచ్చిన శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ కుటుంబ సభ్యులకు చెందిన, వివిధ పట్టణాలలో వున్న ఆస్తులను సాయుధ పోలీసులు కావలా కాస్తున్నారు.

కైరాన్ వ్యతిరేకులు ఉద్రేకంతో ఆ ఆస్తులను ధ్వంసం చేస్తారనే అనుమానంతోనే ఈ రక్షణ ఏర్పాట్లు జరిగినట్లు రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలనుండి వచ్చిన రిపోర్టులు తెలుపుతున్నాయి.

కైరాన్ రాజీనామా యిచ్చారన్న వార్త తెలియగానే అమృతసర్‌లో కిలకస్థానాలన్నిటిలో సాయుధ పోలీసులను కావలా పెట్టారు కైరాన్ కుటుంబ సభ్యులకు గల ఆస్తులను సంరక్షించడానికే ఇది జరిగింది.

పాటియాలాలో ఒక మోటారుకంపెనీ, ఒక సినిమాహాలు, మరో భవనం కైరాన్ కుటుంబానికి చెంది వున్నాయి వాటిని సాయుధ పోలీసులు కావలాకాస్తున్నట్లు పాటియాలా నుండి వార్త అందింది

శ్రీ కైరాన్ బుకాయింపు

చండీగఢ్, జూన్ 16

ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ తాను నిన్న గవర్నరుకు రాజీనామా సమర్పించేముందు దాస్ కమిషన్ నివేదిక ప్రతిని చూశానన్న వార్తలు యదార్థం కాదని అందించారు. గవర్నరుకు రాజీనామా దాఖలుచేసిన అనంతరం మీరు నివేదిక ప్రతిని చూచారా అని విలేకరులడిగిన ప్రశ్నలకు 'ఈ విషయంపై మీరు వివాదం లేవనెత్తవద్దని' కోరుతూ ఎమాధానం యివ్వకుండా దాటవేశాడు.

పార్టీ నూతన నాయకుని ఎన్నుకొనడానికి తాను ఈనెల 19 వ తేదీన శాసనసభా వార్షికసమావేశం పిలవనవడం సరికాదన్నారు నెహ్రూ మృతికి సంతాప తీర్మానం చేసేందుకే ఈ సమావేశాన్ని పిలవడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఈ సమావేశం రాష్ట్రంలోని ప్రతిపక్షపార్టీల కార్యకలాపాలను ఎదుర్కొనదానికి, అభివృద్ధి నిరోధక, విచ్ఛిన్న కర శక్తులపై పోరాటం సాగించడానికి భవిష్యత్ కార్యక్రమాల గురించికూడా చర్చిస్తుందన్నారు

ఇదే లక్ష్యంతో ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సమావేశం కూడా ఈ నెల 18 వ తేదీన జరుగుతుందన్నారు.

ఈ నెల 17 వ తేదీన ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సమావేశానికి తనను ఆహ్వానించలేదని అందువల్ల ఆ సమావేశానికి హాజరయ్యే సమస్యేలేదని కైరాన్ అన్నారు

నూతన నాయకుని ఎన్నికకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం తేదీ నిర్ణయిస్తుందని చెప్పారు "నూతన నాయకుని ఎన్నిక విషయమై నా అభిప్రాయా లేమిటో మీకు తెలుసు" అని అన్నారు

దీనికిముందు శ్రీ కైరాన్ మాట్లాడుతూ మెజారిటీ ఓటులో నూతన నాయకుని ఎన్నుకోవడం కాంగ్రెసు శాసనసభాపక్షం ప్రజాస్వామిక హక్కు అని అన్నాడు

తాను, తన అభిప్రాయాలను అధిష్ఠానవర్గానికి తెలుపలేదని, వారు కోరేవరకూ తెలియజేస్తానని కూడా కైరాన్ చెప్పారు.

ప్రతిపక్ష నాయకుని వ్యాఖ్య

ప్రతాప్‌సింగ్ కైరాన్ ఎదనుండి నిష్క్రమించడం కొంతమందికి హర్షదాయకంగాను, మరికొంత మందికి విచారకరంగాను ఉందని ఎంబాట్ శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ గుర్బనామ్‌సింగ్ వ్యాఖ్యానించాడు.

'పరిపాలనా దక్షుడుగా ఆయన గుణాలను గుర్తిస్తూనే, తన వారిమీద తనకే విశ్వాసం లేకపోయినందోపాటు కైరాన్ తన అభ్యాశకు బానిసైనాడని నేను చెప్పగలను" అని అన్నారు

దాస్ కమిషన్ నివేదిక ప్రకటించాలి

పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రకాశ వీరశాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 16

ప్రజలు యథార్థ విషయాలను తెలుసుకొనేందుకు వీలుగా దాస్ కమిషన్ నివేదికను బహిరంగపరచాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రకాశవీరశాస్త్రి నేడొక ప్రకటన చేశారు

పంజాబ్ కొత్త ముఖ్యమంత్రి రియాసు కంలో వచ్చే తగాదాలను అస్తావిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో పంజాబ్‌లో ఎవరిని ముఖ్యమంత్రిగా నియమించినప్పటికీ స్థిరమైన ప్రభుత్వం ఉండజాలదనీ, అక్కడ ఏర్పడిన పరిస్థితులు సాధారణ స్థాయికి వచ్చి స్థిరత్వం ఏర్పడేవరకూ రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టడం సమంజసంగా వుంటుందని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రణాళికా సంఘ చైర్మన్ పదవి

ప్రధానమంత్రిచే స్వీకరణ

న్యూఢిల్లీ, జూన్ 16

ప్రణాళికా సంఘ చైర్మన్ పదవిని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి స్వీకరించారు.

కేంద్రమంత్రులు శ్రీయులు నందా, కృష్ణమాచారి, సర్దార్ స్వరణ్‌సింగ్, టి ఆల్ భగవన్ ప్రణాళికా సంఘ సభ్యులుగా నియమితులయ్యారు.

మద్రాసు రాష్ట్రంలో కాందిశీకులు

చేలం, జూన్ 16

ఇక్కడికి 13 మైళ్ళ దూరంలోవున్న గ్రామంలో వున్న కాందిశీకుల కాలనీని మద్రాసు సహకారశాఖా మంత్రి శ్రీ యస్ యస్ యస్ మగ్రదియార్ మొన్న శనివారం సాయంత్రం సందర్శించారు.

తాము వ్యవసాయదారులమని అనడాన్ని కలిగి ఉన్నామని, పాగుకు వీలైన భూములను తమకు యివ్వాలని కాందిశీకులు మంత్రికి విన్నవించుకొన్నారు

వారి సమావేశంలో మంత్రి ప్రసంగించి వారి కొక రేడియో బహుమతి చేశారు

208మంది కాందిశీకులుగల 140 కుటుంబాల వారు యిటీవలనేకూడు పాకిస్తాన్ నుండివచ్చి స్థిరపడ్డారు.

న్యాయమూర్తి శ్రీ బెనర్జీ క్షమాపణ

కలకత్తా న్యాయవాదుల కోర్టు బహిష్కరణ విరమణ

కలకత్తా, జూన్ 15

తన వలన మనస్సులో బాధపడిన వారికందరికీ క్షమాపణ చెప్పుకుంటూ న్యాయమూర్తి శ్రీ టి. ఎన్. బెనర్జీ కలకత్తా హైకోర్టు న్యాయవాదుల సంఘ అధ్యక్షునికి నేడు ఒక ఉత్తరం వ్రాశారు.

ఈ ఉత్తరాన్ని న్యాయవాదుల సంఘం పత్రికలకు విడుదలచేసింది.

'న్యాయవాదుల సంఘసభ్యులు నా చర్య వలన బాధపడినట్లు తెలిసింది. ఒకరి నొకరు బాధపెట్టకూడదు అందులోనూ పదవిలోనున్న నాబోటివ్యక్తి అసలు చేయకూడదు. అందువలన నా మూలకంగా బాధపడినవా రందరికీ క్షమాపణ చెప్పుకుంటున్నాను. దీనిని అమోదిస్తారని ఆశిస్తున్నాను' అని ఆ ఉత్తరం వ్రాశారు.

న్యాయవాదులసంఘం ప్రత్యేక సమావేశంలో ఈ క్షమాపణను అంగీకరించి జూన్ 1 వ తేదీనుండి శ్రీ బెనర్జీ అధ్యక్షత వహించే న్యాయస్థానానికి హాజరు కాకూడదని తీర్మానించిన నిర్ణయాన్ని రద్దు చేసుకున్నారు

జూన్ 1 వ తేదీ ఉదయం న్యాయమూర్తి శ్రీ బెనర్జీ, న్యాయవాది శ్రీ ఆర్.కె. సన్యాల్ మధ్య వాగ్వివాదం జరిగింది. న్యాయవాది క్షమాపణ చెప్పిన తరువాత అతనికి శ్రీ బెనర్జీ 5 రూపాయలు జరిమానా విధించారు అయితే అదే న్యాయస్థానంలో ఉన్న మరో న్యాయాధిపతి శ్రీ డి దాసు యీ తీర్పుతో భేదించారు. క్షమాపణ అమోదించిన తరువాత శిక్ష విధించకూడదన్నారు నిర్ణయంకొరకు ఫుల్‌బెంచికి పంపించాలన్నారు

కాశీ విద్యాపీఠంలో పోస్టు గ్రాడ్యుయేటు తరగతులు

వారణాశి, జూన్ 16

ఇంగ్లీషు, హిందీ, చరిత్ర సబ్జెక్టులలో పోస్టుగ్రాడ్యుయేటు తరగతులను కాశీ విద్యాపీఠంలో వచ్చేసంవత్సరంనుండి ప్రారంభించడానికి మేనేజింగ్ కమిటీ నిర్ణయం తీసుకుంది

బీహారు పి. యస్.పి. శాసనసభ్యులు కాంగ్రెసులో చేరిక

పాట్నా, జూన్ 16

ప్రజాసోషలిస్టుపార్టీకి చెందిన 6 గురు శాసనసభ్యులు నేడు కాంగ్రెసులో చేరారు వీరంతా బీహారు శాసనసభకు, శాసనమండలికి చెందినవారు.

వీరుకాక బీహారునుండి ఎన్నికయిన పార్లమెంటు సభ్యుడు రాజేంద్రప్రతాప్సింగ్, మరి ఇద్దరు పి యస్. పి. సభ్యులు కూడ కాంగ్రెస్‌లో చేరారు వీరంతా లక్నోలో గత వారం జరిగిన సోషలిస్టు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్యపరిస్థితి

మెరుగౌతున్న సూచన

చండీగఢ్, జూన్ 16

శ్రీ పి.వి.జి రాజు ఆరోగ్యం క్రమంగా మెరుగౌతున్నది. ఎలాంటి కష్టమూ లేకుండానే ద్రవపదార్థాన్ని మింగగలుగు తున్నాడు. అయినప్పటికి ఆయన ఇంకా స్పృహలేని స్థితిలోనే వున్నారు. ఆయన శారీరక పరిస్థితి సంతృప్తికరంగా వుందని నేడిక్కడ వైద్య ప్రకటనలో పేర్కొన్నారు.

రాజకీయ పరిస్థితిపై జాతీయసమితి చర్చ

న్యూఢిల్లీ, జూన్ 17

పండిత నెహ్రూ మృతి అనంతరం దేశ రాజకీయ పరిస్థితి గురించి దేశంలో సోషలిస్టు శక్తుల పరైక్యత గురించి కొందరు నాయకులు చేస్తున్న ప్రతిపాదనల గురించి కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి వ్యక్తం చర్చిస్తున్నది ఈ రెండు సమస్యలపై యీరోజే ఒక తీర్మానం ఆమోదింప బడగలదని భావిస్తున్నారు.

క్రియాశీల చంద్ర రాజేశ్వరరావు, గంగాధర్ అధికారిగారలను భారతకమ్యూనిస్టుపార్టీజాతీయ సమితి నిన్నటి సమావేశంలో కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నుకొంది.

వీరుపురి ఎన్నికతో కేంద్ర కార్యదర్శి వర్గంలో తొమ్మిదిమంది సభ్యులవుతారు.

శ్రీ జి. అధికారి పార్టీ స్థానకర్తల్లో ఒకరు. చాలాకాలం పొలిట్‌బ్యూరోలో సభ్యులుగా వున్నారు. శ్రీ చంద్ర రాజేశ్వరరావు సుప్రసిద్ధ ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు.

పార్టీ మహాసభ

మహారాష్ట్ర సమితి ఆహ్వానాన్ని అంగీకరించి, రాబోవు 7 వ పార్టీ కాంగ్రెసును బొంబాయిలో జరపాలని సమితి నిర్ణయించింది. మహాసభ జరిగే తేదీలగురించి ఇంకా నిర్ణయం ఏదీ జరగలేదు.

మహాసభ ఎజండా

పార్టీ కాంగ్రెస్ ఎజండాలో యీ దిగువ అంశాలు చేర్చాలని సమితి తీర్మానించింది

(1) అంతర్జాతీయ కమ్యూనిస్టుపద్యమంలో సిద్ధాంత సంబంధమైన విషయాలపై నివేదిక. (2) పార్టీ కార్యక్రమం, (3) విజయవాడ మహాసభ అనంతరం పరిణామాలపై రాజకీయ నివేదిక, (4) నిర్మాణ నివేదిక, (5) పార్టీ కార్యక్రమ ముసాయిదాకు సవరణలు (6) కొత్త జాతీయ సమితి, కంట్రోలు కమిషన్ ఎన్నిక

కార్యక్రమం ముసాయిదాపై జాతీయసమితి చర్చ ముగిసిన మరుక్షణ ఒకటి రెండు అంశాలపై నేడు చర్చ జరగనున్నది.

కార్యదర్శిఎన్నికలోనికి యిద్దరు కొత్త సభ్యుల ఎన్నిక గురించి పత్రికలవారికి వెల్లడించిన పార్టీ ప్రతిపత్తి ఒకరు, కార్యదర్శివర్గంలోనికి కొత్త సభ్యులను చేర్చుకున్నంత మాత్రాన, పార్టీలో ఐక్యతా సాధనకోసం జరుగుతున్న కృషికి యెలాంటి ప్రతిబంధకం వుండబోదని వివరించారు.

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ

ప్రపంచవ్యాపితంగా కమ్యూనిస్టు వర్కర్ల, పార్టీల అంతర్జాతీయ మహాసభ యేర్పాటు గురించి సమితి ఇంతవరకే ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తీర్మానంలో యిలా వుంది

'అంతర్జాతీయ కమ్యూనిస్టు పద్యమంలో నేడేర్పడిన తీవ్ర విభేదాల వలితంగా పద్యమం ఐక్యతకూ, సంఘటనకూ యేర్పడిన తీవ్ర ప్రమాదాన్ని సమితి గుర్తిస్తూవుంది. ప్రపంచవ్యాపితంగా శాంతి, ప్రజాస్వామ్యాలకోసం, జాతీయ విముక్తి, సోషలిజం లక్ష్యాల సాధన కోసం సాగుతున్న పోరాటంపై దీని చెడ్డ ప్రభావాలు వుండక తీరదు. ఈ పరిణామాల వలితంగా సోషలిస్టు శిబిరం ఐక్యత, ఆధ్యుడయిన శక్తులు బలహీనపడుతవి అతి కష్టభరితమయిన పరిస్థితుల్లో పనిచేస్తూ, సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధక పాలనను ప్రతిఘటిస్తున్న పెట్టుబడిదారీ దేశాలలో వి కమ్యూనిస్టు పార్టీలకు తీవ్రమయిన నష్టం జరుగుతుంది ఆ దేశాలలో కమ్యూనిస్టుపార్టీల సమైక్యతకు ప్రమాదం కలుగుతూ వుంది.

"ప్రస్తుత సంక్షోభానికి, చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వపు అభిప్రాయాలూ, ఆచరణలే బాధ్యత. ఈ ప్రమాదకరమైన యీ పైఅరులనూ, ఆచరణలనూ గట్టిగా నొక్కవలసిందే. అయినా, యీ కృషి సందర్భంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను పునరుద్ధరించడం మన లక్ష్యంగా వుంటుంది.

'బహిరంగవాద ప్రతివాదాలను నిలారింపజేసేటందుకు సోవియటు యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ఎడి పడే చేసిన ప్రయత్నాలనూ, చైనా కమ్యూనిస్టుపార్టీతో సాధారణసంబంధాల పునరుద్ధరణకోసం చేసిన కృషినీ జాతీయ సమితి హర్షిస్తూవుంది. ఈ సందర్భంలో అనేక యితర దేశాల పార్టీలుకూడా ప్రముఖమైన కృషినే చేశాయి.

"అయితే దురదృష్ట వశాత్తు, చైనాపార్టీ నాయకులు సోదర పార్టీల యీ కృషిని స్వీకరించకుండా, ఆయా పార్టీలపై తమదారులను మరింత తీవ్ర చేశారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు పద్యమంలో తమనిచ్చిన స్థాయి కలాపోయాను యిసుకపడిందాడు.

"ఈ పరిస్థితిలో ప్రమద కమ్యూనిస్టు వర్కర్ల పార్టీల సభ జరగడం అవసరమని సమితి అభిప్రాయపడుతూవుంది. మహాసభకు అవసరమైన సన్నాహాలనన్నింటినీముందుగానే చేసుకోవాలి కాలపరిమితిగదు ఇలాంటి మహాసభ అవసరమని పార్టీ 1962 డిసెంబర్‌లోనూ, 1963 అక్టోబర్‌లోనూ సూచించింది

గత మహాసభ సన్నాహకకమిషన్‌లోవున్న పార్టీలలోనే తిరిగి తూసారిగూడా సన్నాహకసంఘం ఎనిచేయాలి, లేదా అంతా ఆమోదించిన ప్రతి ఎదులతో యిలాంటి కమిషన్ ఏర్పాటు కావాలి ఆ మహాసభకు అవసరమైన సన్నాహాలన్నిటినీ ఆ కమిషన్‌పు అప్పగించాలి

"ఈ విషయమై చైనా పార్టీ కేంద్ర కమిటీచేసిన ప్రతిపాదనకు జాతీయ సమితి నమ్మతిందజాలదు. సోవియట్ - చైనాపార్టీల మధ్య ముఖాముఖి సంభాషణలకూ, విస్తృత ప్రాతిపదికపై సంప్రతింపులకూ, సన్నాహక ముసాయిదా కమిషన్ ఏర్పాటు జరగాలని వారు సూచిస్తున్నారు. ఇవేంతా జరగడానికి మహాసభను నాలుగు లేదా ఐదు సంవత్సరాల వరకు వాయిదా వేయాల్సి వస్తుంది. ఇలాంటి ఎలంబన ఎప్పుడబలకు సమ్మతి వలీబపడదు. ఇదువల్ల అంతర్జాతీయ ఉద్యమంలో మరింత గందరగోళానికి, విచ్ఛిన్నతలకూ అవకాశం యేర్పడుతుంది

"తిరిగి జరిగే యీ మహాసభ 81 పార్టీల ప్రకటనను పునరుద్ఘాటించడంతోనో, ఆ విధాన ప్రకటనకు విరుద్ధంగా వచ్చిన వివాద, రివిజనిస్టు పెడధోరణులను విమర్శించి విడిచిపెట్టడంతోనో సరిపుచ్చుకోరాదు 1960 దరిమిలా ప్రమంద వ్యాపిత పరిణామాలనూ, ప్రజాస్వామ్యం, జాతీయ విముక్తిపద్యమం, సోషలిజంకోసం ప్రపంచవ్యాపితంగా జరిగిన పోరాటాలనూ ఈ మహాసభ సమీక్షించాలి. సోషలిస్టు పునర్నిర్మాణం. సోదర సోషలిస్టు దేశాలమధ్య ఆర్థిక సహకారం వివిధదేశాల పార్టీల మధ్య సంబంధాలు, యితరాది సమస్యలన్నింటినీ సమీక్షించాలి అయా అనుభవాల నుండి పాఠాలను తీయాలి అగుణుపాఠాల ఆధారంగా ప్రమంధవ్యాపితంగా సామ్రాజ్యవాదానికీ, అభివృద్ధినిరోధకతకూ వ్యతిరేకంగా జరిగే పోరాటానికి సోషలిస్టు లక్ష్య విజయసాధనకూ మార్గం నిర్దేశించాలి.

'అలాంటి అంతర్జాతీయ మహాసభ

ఈడుపుగల్లు, కపిలేశ్వరపురంలో అగ్ని ప్రమాదాలు

విజయవాడ, జూన్ 16

నేటిరాత్రి దాదాపు 8½ గంటలకు కృష్ణా జిల్లా ఈడుపుగల్లు, కపిలేశ్వరపురం గ్రామాల్లో అగ్నిప్రమాదాలు సంభవించాయి.

ఈ రెండు మూడు రోజుల్లో ఈడుపుగల్లులో అగ్నిప్రమాదం జరగటం ఇది రెండవసారి.

కపిలేశ్వరపురంలో వాముల, ఈడుపుగల్లులో వామలు, చామిళ్ళు అగ్నికాహుతయాయి

సోఫనోవాంగ్‌కు సాపన్నాఫామా ఆహ్వానం

తటస్థదేశంతో తమను కలుసుకోవలసిందిగా అభ్యర్థన

వియంతియాన్ జూన్ 16

లావోస్ వంశోద్ధాన్ని ఎరిక్కరించడానికి ఎయత్నం చేయడానికి తటస్థ తటస్థ దేశంతో కలుసుకోవలసినదిగా లావోస్‌తటస్థ పక్ష ప్రధాని సౌవన్నాఫామా పాథెట్‌లావో నాయకుడు సోఫనోవాంగ్‌ను కోరాడని వేదికక్కడ ప్రకటించారు.

ఈ మధ్య లావోస్‌లో ఉత్పన్నమైన సమస్యలను చర్చించడానికి లావోస్‌లోని మూడు పక్షాల నాయకులు సమావేశంకావాలని సౌవనోవాంగ్ ఇదివరకలోనే ప్రతిపాదించారు.

లావోస్ సమస్యా పరిష్కారానికి సోవియట్ యూనియన్, బ్రిటన్, భారతదేశం పోలాండ్, కెనడా దేశాలు లావోస్‌లోని మూడు పక్షాలతో కూడుకొన్న మహాసభ జరగాలన్న పోలాండ్ ప్రతిపాదనను సౌవన్నాఫామా అంగీకరించారు

బ్రిటన్, రష్యా అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధికారులు నేడిక్కడ నుండి సౌవనోవాంగ్‌ను కలుసుకొనడానికి భాంగ్‌షేకు బయలుదేరి వెళ్ళారు

సౌవనోవాంగ్‌ను కలుసుకొనడానికి ఈ వారంలో వీరుచేసిన మూడుప్రయత్నాలూకూడా ప్రయాణానికి వాతావరణం సరిగా లేనందువల్ల విఫల మయ్యాయి.

శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెసు విజయం

బందరు, జూన్ 16

కృష్ణాజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి నిన్న రెండు శాసనమండలి స్థానాలకు జరిగిన ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థులైన శ్రీ ఘంటా కృష్ణమూర్తి శ్రీమతి వల్లభనేని కమల కుమారి గెలుపొందారు

మొత్తం 866 ఓట్లు పోలయ్యాయి. మొదటి లెక్కింపులో శ్రీ కృష్ణమూర్తికి 440, శ్రీమతి కమలకుమారికి, 176 శ్రీమతి మానికొండ సూర్యావతికి (పోటీ కమ్యూనిస్టు పార్టీ) 105, శ్రీ పాటిబండ్ల కోదండరామయ్యకు కమ్యూనిస్టుపార్టీ) 87, శ్రీ ఎర్రంనేని శివరామకృష్ణారావుకు (ఇండిపెండెంటు) 58 ఓట్లు వచ్చాయి.

రెండు, మూడు లెక్కింపులు పూర్తయిన తర్వాత శ్రీమతి కమలకుమారికి 319 ఓట్లు, శ్రీమతి సూర్యావతికి 131 ఓట్లు, శ్రీ కోదండరామయ్యకు 101 ఓట్లు వచ్చాయి. (వి. వి.)

నెల్లూరుజిల్లాలో

గూడూరు, జూన్ 16

నెల్లూరుజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి రాష్ట్రశాసన మండలికి కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు యస్. వి కృష్ణారెడ్డి, పి. ఎ. రాఘవరెడ్డిగార్లు గెలుపొందినట్లు ప్రకటించారు శ్రీ రాఘవరెడ్డి ప్రస్తుతం శాసనమండలి సభ్యులు ఈ నియోజకవర్గంనుండి పోటీపడిన స్వతంత్రపార్టీ అభ్యర్థి శాసనమండలి ప్రస్తుత సభ్యులు అయిన శ్రీ పి. వి కృష్ణారెడ్డి ఓడిపోయారు.

తూర్పు పాకిస్థాన్‌లో మైనారిటీల ఆస్తుల అమ్మకంపై నిషేధం

ఢాకా, జూన్ 16

తూర్పు పాకిస్థాన్‌లో మైనారిటీ జాతీయులు తమదగు అధికారుల అనుమతిలే కుండా తమస్థిరాస్తులను అమ్మడంగానీ, బదిలీచేయడంగానీ నిషేధిస్తూ తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వం జారీచేసిన కొండిక్కు ఆర్డినెన్సును తూర్పుపాకిస్థాన్ శాసనసభ నేడు ధృవపరిచింది.

ఈ ఆర్డినెన్సు న్యాయసమ్మతమైనదికాదని ఇది వివక్షతూపే చట్టమని ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఈ చట్టంమైనారిటీ జాతీయులు బలవంతంగా దేశాన్ని వదలిపెట్టి వెళ్ళవలసిన పరిస్థితి కల్పిస్తుందని కూడా ప్రతిపక్షం నిరసించింది. దేశంలో పూర్తిగా సాధారణ పరిస్థితి నెలకొన్నదని ప్రభుత్వం చెబుతున్న దృష్ట్యా ఈ ఆర్డినెన్సు అనవసర మైనదని ప్రతిపక్ష సభ్యులు వాదించారు.

ఈ చర్చలో పాల్గొన్న మైనారిటీ జాతుల ఏకైక సభ్యుడు త్రిదిబ్‌రాయ్ మాట్లాడుతూ గత జనవరిలో జరిగిన కల్లోలాలకుగల కారణాలగురించి దర్యాప్తు చేయడానికి ఒక న్యాయ విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు

దీనికి ఆర్థిక మంత్రి హఫీజుర్ రహిమాన్ జవాబిస్తూ మైనారిటీ ప్రయోజనాలను కాపాడాలనే ఈ ఆర్డినెన్సు ఉద్దేశించిందని చెప్పుకొన్నారు.

మార్క్సిజం లెనినిజం శ్రామికవర్గ అంతర్జాతీయత సూత్రాల ఆధారంగా యావత్తు కమ్యూనిస్టు పద్యమాన్ని పురోగమింప చేయగుందదీ మన పద్యమానికి చెందిన విజ్ఞాన వారసత్వాన్ని పరిరక్షించగలదని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి విశ్వసిస్తూవుంది.'

నెహ్రూమృతికి వివిధ దేశాల పార్లమెంటుల సంతాప సానుభూతులు

న్యూఢిల్లీ, జూన్ 15

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ చైర్మన్ అయిన డాక్టర్ జకీర్ హుసేన్‌కు ప్రధాని నెహ్రూ మృతికి సంతాపం వెల్లడిస్తూ అనేక విదేశాల పార్లమెంటులు తమ సానుభూతి సందేశాలను పంపించాయి

అలా పంపించిన దేశాల పార్లమెంటులలో ఈ క్రింది వున్నవి

నేపాళం, జోర్డాన్, సోవియట్ యూనియన్, జపాన్, నెదర్లాండ్సు, లక్సంబర్గ్సు.

రహస్య ఫైళ్ళవల్ల జర్గుతున్న అన్యాయం

మైసూర్ పబ్లిక్ సర్వీసు కమిషన్ వార్షిక నివేదిక విమర్శ

బెంగుళూరు, జూన్ 17

తమ క్రింది ఉద్యోగులపై ఉన్నతాధికారులు, ప్రభుత్వశాఖల అధిపతులు యేర్పాటుచేసిన రహస్య ఫైళ్ళ పద్ధతి చాలా అధ్వాన్నంగా వుంటున్నదనీ యీ ఫైళ్ళలో క్రిందివారిపట్ల పై అధికారుల చిత్తవృత్తితప్ప మరేమీ పుపయుక్త సమాచారం కనబడదని మైసూరురాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 1963-64 వార్షికనివేదికలో విమర్శించింది.

ఈ నివేదికను ఈ నెల 16 వ తేదీన మైసూరు శాసనసభలో ప్రవేశపెట్టారు.

ఈ ఫైళ్ళ పద్ధతిని కమిషన్ యింకా ఈ క్రిందివిధంగా విమర్శించింది :

'క్రిందిఉద్యోగులగురించి పైవారు తమరహస్య ఫైళ్ళలో వ్రాసే అభిప్రాయాలకుఆధారాలంటూ తరచుకన్పించవు అధారాలన్నీపైవారిది త్తివృత్తులను మాత్రమే తెలియజేస్తుంటవి. ఈ అభిప్రాయాలు తరచు మారుతూ వుంటాయిగూడా. పై అధికారిమారినప్పుడల్లా ఈఅభిప్రాయాలుగూడ విధిగా మారుతుంటాయి. అందుకని వాటిని నమ్మడం అసాధ్యం. ఈ పద్ధతివల్ల రహస్య ఫైళ్ళ యేర్పాటు అర్థరహితమైన ఒక సంప్రదాయంగా పరిణమించింది.

అనేక ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ నియామకాలకుగాని ప్రమోషన్లకుగాని ఒక క్రమపద్ధతి గానీ లేదు, నియామకాలూ, పునర్నియామకాలూ సర్వీస్ కమిషన్‌తో నిమిత్తం లేకుండానే జరిగిపోతున్నవి ఇలాంటి వనేకం దూర్పుకు పూర్తి విరుద్ధంగా జరిగాయి.

తమ కిష్టులైన వారికి పుద్యోగాలివ్వడానికి గానీ, ప్రమోషన్లకుగానీ ప్రస్తుత నిబంధనలు ప్రతిబంధకంగా కన్పించనప్పుడు వాటికి సవరణలు ప్రతిపాదించబడిన వుదంతాలు గూడా అనేకం కన్పించాయని యీ వివేదిక పేర్కొన్నది.

మద్రాసు రేవునుండి ఖనిజాల ఎగుమతి

మద్రాసు, జూన్ 16

మద్రాసు రేవునుండి 19691-64వ సంవత్సరంలో పదిలక్షల టన్నులకు పైగా ఖనిజం ఎగుమతి అయినట్లు పోర్టుట్రస్టు అధ్యక్షులు శ్రీ టి. కె. వళనియప్పన్ నేడిక్కడ తెలియజేశారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పదిహేను లక్షల టన్నుల ఖనిజం ఎగుమతిచేయాలని అనుకున్నట్లుకూడా ఆయన చెప్పారు.

ఖనిజాల ఎగుమతికి కొత్తగా నిర్మించిన జవహర్‌డాక్‌ను ప్రత్యేకించినట్లుకూడాఆయన చెప్పారు, ప్రస్తుతం రెండు బెర్తులు పనిచేస్తున్నాయనీ మూడోది త్వరలోనూ, వాల్గపది జూలై చివరకు పనిచేయటం ప్రారంభిస్తాయనీ చెప్పారు.

ఈబెర్తుల నిర్మాణం పూర్తిఅయితే, రేవులో మొత్తం పదునొకండు బెర్తులు ఉంటాయనీ, ఇందుమూలకంగా ప్రస్తుతం రేవులోఉన్నరద్దిని తగ్గించటానికి ఉపయోగ పడుతుందనీచెప్పారు

కాందిశీకులకు మద్రాసు రాష్ట్రంలో తాత్కాలిక క్యాంపు

గుమ్మిడిపూడి వద్ద ఏర్పాటు చేసే సూచన

మద్రాసు, జూన్ 16

తూర్పు పాకిస్థాన్ నుండి వచ్చే కాందిశీకులకు తాత్కాలిక క్యాంపును ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం చేసిన సూచనను మద్రాసు ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తోంది.

మద్రాసునగరానికి ఉత్తరంగా 47 కిలోమీటర్లదూరంలో ఉన్న గుమ్మిడిపూడివద్ద ఈ క్యాంపు ఏర్పాటు చేస్తారనుకుంటున్నారు. ఈ క్యాంపులో 600 కుటుంబాలు ఉండవచ్చు. దక్షిణప్రాంతంలో పునరావాసం ఏర్పాటు చేసిన కాందిశీకులు యీ క్యాంపులో ఉంటారు.

ఈ సూచన మొదట దక్షిణమండల గత సమావేశంలో చేశారు.

ఇప్పటికే మద్రాసు రాష్ట్రంలోకి వచ్చిన కాందిశీకులకు కోయంబత్తూరు, సేలం ప్రాంతాలలో క్యాంపులు ఏర్పాటుచేశారు తమకు వ్యవసాయం చేసుకోవటానికి భూమి కావాలని డిమాండ్ చేశారు. వ్యవసాయేతరవనులు అప్పగిస్తే, చేయనిరాకరించారు

కాందిశీకులు వనిచేయ నిరాకరిస్తే, ప్రభుత్వం రోజువారీ యిస్తే అలవెన్సు కొనసాగించాలా అనే విషయం పరిశీలించవలసి ఉందని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు. కాందిశీకులు వచ్చిన తరువాత ఒక మాసం వరకు రోజువారీ అలవెన్సు యివ్వాలి ఉంది.

శాసనమండలి ఎన్నికలు :

శ్రీ విజయరామరాజు నామినేషన్ దాఖలు

కడప, జూన్ 16

"ఉపాధ్యాయ" పత్రిక ప్రధాన సంపాదకులూ, ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ నాయకులూ అయిన శ్రీ వి. విజయరామరాజుగారు పట్టభద్రుల రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గంనుండి శాసనమండలికి జరుగనున్న ఎన్నికలలో పోటీచేయుటకు, అభ్యర్థిగా జూన్ 11వ నామినేషన్ దాఖలుచేశాడు.

విజయనగరంలో బండ్ల కూలీల రేటు హెచ్చింపు

విజయనగరం, జూన్ 16

విజయనగరం పి డబ్ల్యు. మార్కెట్టులో పనిచేసే మకా కార్మికులు, ఒంటెద్దు బండ్లవారు. పట్టణంలోవున్న వస్త్రుల మిల్లులలో పనిచేసే మకా కార్మికులు సుమారు 3 వందల మంది హెచ్చు కూలికై సమ్మెచేశారు. తమకు ఎగుమతి, దిగుమతి, తూకం, కూలీ రేట్లు ప్రస్తుతం వున్న రేట్లపైన కొన్నింటి విషయంలో 6 పైసలు, మరికొన్నింటివిషయంలో 3 పైసలు అదనంగాకావాలని వారు సమ్మెచేశారు. దీనివల్ల జూన్ 7 వ ఆదివారంనాడు మార్కెట్టు వ్యాపారం పూర్తిగా

సూర్యారాయాంధ్ర నిఘంటువు ప్రచురణ

సాహిత్య అకాడమీ బాధ్యత తీసుకోగలదని శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూన్ 15

ఆంధ్రభాష సర్వతో ముఖాభివృద్ధికి ఆంధ్ర దేశాభ్యుదయానికి అపూర్వమైన కృషి కావించి, ఆంధ్ర భోజునిగా పేరొంది అజరామరమైన కీర్తి ప్రతిష్ఠలను అర్జించి ఇటీవలనే వ్యర్థీయులైన రావు వెంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దూరు మహోత్కృష్టమైన మహోదాత్తమైన ఆశయంతో తలపెట్టిన, "సూర్యారాయాంధ్రనిఘంటువు" శేష భాగాన్ని పూర్తిచేయ ఛానికి ఆంధ్రసాహిత్య అకాడమీ కాయకల్పకృషి చేస్తుందని అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

అకాడమీ తరపున నేటి సాయంత్రం ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో జరిగిన వ్యర్థీయ సూర్యారాయ వంస్మరణ సభకు డా॥ గిడుగు వెంకట సీతాపతి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు సదస్సులకు స్వాగతం చెప్పారు.

ఒక సమగ్రమైన నిఘంటువును ప్రచురించాలని దాదాపు అర్ధశతాబ్ది క్రితము విజయపురం మహారాజావారు ప్రారంభించిన "సూర్యారాయ నిఘంటువు" నిర్మాణము పెక్కు కారణాలుగా పూర్తి కాలేదనీ అట్టి నిఘంటువును పూర్తి చేసే కార్యభారాన్ని అకాడమీ, ప్రజలు వహించాలనీ వైయారణి శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి సూచించగా, అకాడమీ ఈ నిఘంటువునిర్మాణవిషయంలో తప్పకుండా పూనుకోగలదని డా॥ గోపాలరెడ్డి చెప్పారు. మహారాజావారి భాషాపోషణను పాఠకుల్యాంగా శ్రీ శాస్త్రి వివరించారు.

తెలుగు కవిత్వానికి సంస్కృత పాండిత్యానికి విజయపురం మహారాజా కావించిన అసమాన కృషి డా॥ దివాకర్ల వెంకటావధాని క్లాసిస్తూ దాదాపు పూర్తి అయినట్టి సూర్యారాయ నిఘంటువును అకాడమీ చేపట్టి వెలికి తీయకరావడం అత్యవసరమని అన్నారు.

మహారాజాతో తమకుగల పరిచయాన్ని డాక్టరు సీతాపతి తెలియజేస్తూ వారి సాహితీ కృషిని ఉగ్గడించారు.

శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి విజయపురం మహారాజా జీవిత విశేషాలను, సాహితీ సేవను వివరిస్తూ వ్రాసిన వ్యాసానికి అకాడమీ తరపున సూటబడహార్లను డాక్టర్ గోపాలరెడ్డి అందజేశారు.

వ్యర్థీయ సూర్యారావు ఆంధ్రభాషా వికాసానికి దాదాపు కోటి రూపాయల మేరకు వ్యయపరచడమే కాకుండా, సమగ్రాభివృద్ధికి అనిరత కృషి కావించారని వక్తలు పేర్కొన్నారు.

ఈ వంస్మరణ సభకు సాహితీ వేత్తలు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, గడియారం వేంకట శేష శాస్త్రి, తాపీ ధర్మారావు, తెన్నేటి విశ్వనాథం వ్రభృతులు హాజరైనారు.

తేరళ పరిశ్రమలకు తూప్పు జర్మనీ సాయం

కాలికట్, జూన్ 17

తమ దేశం కేరళ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి యితోధికంగా తోడ్పడటానికి సిద్ధంగా ఉందని, తూర్పుజర్మనీసహాయవాణిజ్యప్రతినిధి హెచ్. జె. ప్యూక్ నిన్న యిక్కడ చెప్పారు.

ఆ రాష్ట్రంలో పెద్దింగ్ ఎంక్రోత్స్ నిర్మాణకర్మాగారానికి, సిమెంటు కలపపరిశ్రమలకు, సహాయం చేయగలదని ఆయన చెప్పారు ఈ సహాయ ప్రతిపాదనను కేరళ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈయన ప్రస్తుతం యీ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. 30 లక్షల రూపాయలు పెట్టబడితో తమ దేశ సహకారంతో నిర్మించబడుతున్న ఒక కాస్టిక్ సోడా ఫ్యాక్టరీని ఆయన సందర్శించారు.

తూర్పు జర్మనీ - భారతదేశాల మధ్య 1954 నాటికి వర్తకం 2 కోట్ల 30 లక్షల రూపాయలమేరకు వుండేది. 1964 నాటికిది సుమారు రు. 35 కోట్లకు పెరిగిందని ఆయన చెప్పారు.

ప్రతి విద్యార్థి కనీసం మూడు భాషలను మాతృభాష, ఇంగ్లీషు, హిందీ తప్పక చదవాలని మద్రాసు రాష్ట్ర విద్యాశాఖాధికారి శ్రీ సుందరవడివేలు కోయంబత్తూరులో మాట్లాడుతూ చెప్పారు.

తెండరు నోటీసు

కొల్లిపర పంచాయతీ

గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా కొల్లిపర గ్రామ పంచాయతీకి చెందిన ఒక ముర్రాతాతి దున్నపోతును, ఒక ఒంగోలు ఆబోతును ది 31-3-65 వరకు సంరక్షించి మేపుటకుగాను పిల్చు పెండర్లు ది 28-6-1964 పొయంత్రము 3 గం॥ వరకు తీసికొనబడును. పదిరు పిల్చు పెండర్లు అదే రోజు సాయం గం 3-15 వి. లకు హాజరైన పెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

అందుకై కట్టవలసిన డిపాజిట్టు రు 200/-

(సం.) జి. ఎ. కరీం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

60 వ రోజు
అంతా చూడకపోతే
నేడే చూడండి!
శ్రీ కృష్ణా - రాజమండ్రి

గీతాంజలివారి
కోహ్రా
వహీదా, విశ్వజిత్, లలితాపవార్ మొదలగువారు
దర్శకత్వం:
బిరేన్ నాగ్
— హార్ట్ బ్రేకర్స్
Suvarna



ఇంక యథావిధిగా వర్షాలు కురియును!

చాలు! పహాణంగా వర్షాకాలం వక్రమంగా అరంభ మగును. కాని ఒక్కొక్క స్థలమందు వకాలంలో కావలసినప్పుడు వర్షములు కురిస్తేనే వ్యవసాయానికి లాభకరం. కిర్లోస్కర్ ఎన్.డబ్లియు. 2 పంపు సహాయమున మీ అగత్యతనుసారం నీటి సరఫరాచేసి రూడిగా పంట పమృద్ధిని పొందండి. ఈ పంపు ఎక్కువ నీటిని పీల్చగలిగినప్పటికిన్ని విద్యుచ్ఛక్తిగాని లేక మానె గాని అర్థు తక్కువ యగును. కే హెచ్.పి. ఇంజన్ తోడించిగాని లేక బెల్టువల్ల నడపబడిగాని దీనిని వాడవచ్చును.

ఎన్.డబ్లియు. 2 పంపు
సైజు: 3"x 3½"
హెడ్: 3 మరియు 5 హెచ్.పి.

కిర్లోస్కర్

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి, జిల్లా: సాంగ్లి.

బ్రాంచి ఆఫీసు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 338/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. (ఆం. ప్ర.)

టెలీ కమ్యూనికేషన్ ఉపగ్రహ నిర్మాణం

అమెరికా - రష్యాల మధ్య చర్చలు

జెనీవా, జూన్ 18

ప్రపంచ వ్యాపిత వార్తా ప్రసారానికి వినియోగపడే టెలీ కమ్యూనికేషన్ ఉపగ్రహ నిర్మాణం విషయమై అమెరికా తయారుచేసిన పథకాలను గురించి అమెరికా, రష్యాదేశాల నిపుణుల మధ్య ప్రారంభం అయిన చర్చలు నేడు ప్రసారమయ్యాయి.

సంభాషణలు ప్రమోదకరంగాఉన్నాయని సమావేశానంతరం విడుదలయిన ప్రకటనలో వుంది.

ఉత్తర అట్లాంటిక్, పసిఫిక్, హిందు మహాసముద్రాలమీదుగా ఉపగ్రహాలతో ఒక పథకాన్ని 1967 చివరిలోగా పూర్తిచేయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది.

టిబెట్‌లో రైలు మార్గం నిర్మాణం

లాసాను ఇతర చైనా ప్రాంతాలతో కలుపుతూ

న్యూఢిల్లీ, జూన్ 17

టిబెట్ రాజధాని లాసాను చైనాలో వి యితర ప్రాంతాలతో కలుపుతూ రైలుమార్గాన్ని నిర్మించుతున్నారు.

పర్వత ప్రాంతమైన టిబెట్‌లో రైలుమార్గాలను నిర్మించడం ఇప్పటివరకూ కష్టసాధ్యంగా వుంది.

లాసాను ఇతర చైనా ప్రాంతాలతో కలిపి రైలు మార్గంనిర్మాణం వచ్చే యేడాదిలోగా పూర్తి కాగలదు.

నెహ్రూ మృతికి కరైకల్ హైకోర్టు సానుతాపం

కరైకల్, జూన్ 17

నేనటి నెలవుల అనంతరం నిన్న తెరచిన కరైకల్ హైకోర్టు నెహ్రూ మృతికి సంతాప సూచకంగా 15 నిముషాలు వాయిదా పడింది.

నెహ్రూ గుణగణాలను గురించి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రసంగించారు. కరైకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూడా మాట్లాడిన తర్వాత కోర్టు వాయిదా పడింది.

బొంబాయి వద్ద దిగిన విమాన ఉదంతం

విమానాన్ని అడ్డెకిచ్చిన బ్రిటిష్ కంపెనీ వారి ఆందోళన

లీడ్స్, జూన్ 18

బొంబాయి సమీపంలో యిటీవల విడిచిపెట్టి వెళ్ళిన విమానం యజమానులు తమ విమానాన్ని గురించి ఆందోళన పడుతూ బొంబాయిలోని పోలీసులను అందుకు సంబంధించిన పహదారాన్ని తెలువవలసిందిగా కేబిల్ చేశారు.

ఆ విమానం అరీదు 17000 పౌన్లు. విమానం యజమానులైన విలియమ్స్ ఎయిర్ బార్టర్ కంపెనీవారు పూల్కాట్ అనే అతనికి ఒక నెలరోజుల పాటు వాడుకోవడానికి ఆ విమానాన్ని 700 పౌన్లకు అద్దెకిచ్చారు. అద్దె చెల్లించబడింది కూడా.

విమానం సరియైన స్థితిలో వున్నదీ లేనిదీ తెలువవలసిందిగా కూడా అభ్యర్థించుతూ ఆ కంపెనీవారు బొంబాయి పోలీసులకు కేబిల్ పంపారు. తమ విమానానికి కాపలా వుంచవలసిందిగా కూడా వారు కోరారు.

అద్దెకు తీసుకొన్న పూల్కాట్ తన అడ్రసును "పైంట్ జార్జిహోటల్ బీచుట" అని యిచ్చాడు.

ఈ విమానం వర్జియా సిండికాట్ లోని బహైన్‌కు వచ్చి ఆ తరువాత కరాచీకివెళ్ళింది.

జూన్ 7 వ తేదీన విమానం కరాచీనుండి బయలుదేరింది. తాను ఇరాక్ వెడుతున్నట్లు పైలానికుడు చెప్పాడు. కాని అది అక్కడకు రాలేదు.

ఆ తరువాత అది బొంబాయి సమీపంలో దిగినట్లు విమానకంపెనీ యజమానులకు తెలియవచ్చింది.

దీనిబట్టి పూల్కాట్ యిచ్చిన సమాధానాన్నిబట్టి విమానం భారతదేశంలో వున్నట్లు తనకు తెలియదనీ దర్యాప్తు జరుపుతున్నారని చెప్పినట్లు తెలుస్తుంది.

కెప్టెన్ మాలిక్ నేటి రాత్రి యిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ యిలా అన్నాడు:

ఆ ప్రాంతంలో విమానం ఎందుకు వున్నదో మాకు అర్థం కావడంలేదు. ఒక నెల రోజుల కోసం విమానాన్ని అద్దెకు తీసుకొన్నాడు. దాని అరీదు 17 వేల పౌన్లు. కాని యిప్పుడు దాని స్థానే మరొక విమానాన్ని సంపాదించు కోవలంటే 20 వేల పౌన్లకు పైగా అవుతుంది.

భారత - నేపాల్ దేశాల వార్తా సంబంధాలు

అవసరమని కేంద్రమంత్రి శ్రీ సిన్హా

న్యూఢిల్లీ, జూన్ 17

భారత-నేపాల్ దేశాలమధ్య పెలి కమ్యూనికేషన్ల వ్యవస్థ యేర్పాటు ఉభయదేశాల మధ్య సత్సంబంధాలను మరింత పెంపొందింపగలదని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నిన్న యిక్కడ చెప్పారు.

భారత- నేపాల్ దేశాల టెలి కమ్యూనికేషన్ల మహాసభకు శ్రీ సిన్హా ప్రారంభోత్సవం చేశారు.

నూనెకంపెనీలకు నష్టపరిహారం

ట్రిబ్యునల్ సభ్యుల అర్హతపై సింహళంలో పేచీ

కొలంబో, జూన్ 16

నూనె కంపెనీలకు నష్టపరిహారం నిర్ణయించేందుకు నియమించబడిన ట్రిబ్యునల్ నియామకం సరిగాలేదనీ, దాని కాపీరణ జరిపే హక్కులేదు గనక విలాసాలపై షెల్ కంపెనీ పెట్టిన దరఖాస్తును ట్రిబ్యునల్ త్రోసివుచ్చింది.

ట్రిబ్యునల్ సభ్యులను నియమించింది గవర్నరు జనరలే అయినా, జ్యూడిషియల్ సర్వీస్ కమీషన్‌చేత నియమించబడితే తప్ప సభ్యులకు పరిహారం నిర్ణయం చేసేహక్కు వుండదని పిర్యాదీ తరపు అడ్వొకేట్ వాదన.

ఈ విషయం మీద సుప్రీంకోర్టుకు వెడతామని ఆయన అన్నారు.

దరల తగ్గింపు ఆందోళనకు సన్నాహాలు

బొంబాయి, జూన్ 15

నిత్యావసర వస్తువుల దరల కంట్రోలు కోరుతూ దేశవ్యాపితంగా త్వరలో ఒకరోజు హరాల్ జరపటానికి సన్నద్ధం కావలసిందిగా హింద్ మజ్దూర్ సభ కేంద్ర కార్యాలయం, రాష్ట్రశాఖలన్నింటికీ ఆదేశాలిచ్చింది.

'ఇటీవల కేంద్ర ఆర్థికమంత్రి, ప్రధాన మంత్రి ప్రకటనలను చూచిన ప్రజలు, ఏదో కొంత మేలు జరుగుతుందనీ, నిత్యావసర వస్తువుల దరలు కంట్రోలుచేస్తారని ఆశించారు. కాని ప్రభుత్వం ఇంతవరకు ఏ నిర్దిష్ట చర్యలు తీసుకోనందున ప్రజల ఆశలు, అడియాశలయ్యాయి" అని సభ ప్రధాన కార్యదర్శి శ్రీ మనోహర్ కోత్వాల్ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

దేశవ్యాపిత హర్తాల్ ఏప్రిల్‌నెలలోనేజరపాలని హింద్ మజ్దూర్ సభ మొదట్లోనిర్ణయించింది. ఏప్రిల్ లోగా ధరలను అదుపులో పెట్టటానికి ఏదోఒక నిర్దిష్టచర్య తీసుకొంటామని కేంద్ర కార్మికమంత్రిహామీయిచ్చినందునతాత్కాలికంగా అప్పటికి ఆ కార్యక్రమాన్ని వాయిదావేయడం జరిగింది. గత రెండు నెలలనుండి దరలు రెట్టింపు పెరిగాయి. వార్తానాలు వార్తానాలుగానే వున్నాయి. ప్రజల జీవనపరిస్థితి దుర్భరంగా తయారవుతున్నది.

"ఆహారధాన్యం దరలు 40 నుండి 60 శాతం పెరిగాయి. ముఖ్యంగా గోధుమధర 100 శాతం పెరిగాయి" అని ఆయనఅన్నారు.

కోసీనదికి వరదవచ్చే సూచన

ప్రాజెక్టు అధికారులకు హెచ్చరిక

పాట్నా, జూన్ 16

కోసీనదిలోని నీటిమట్టం నెమ్మదిగా పెరుగుతున్నందుకు కోసీ ప్రాజెక్టువద్ద ఎనిచేసే ఇంజనీర్లు, ఇతరులు జాగ్రత్తగా కనిపెట్టి ఉండవలసిందని సూచనలు ఎంపించారు.

నేపాల్ ప్రాంతంలో దాల్వావద్ద కొత్తగా నిర్మించిన అర్ధచంద్రా కారిపు కట్టవద్దకు నీరు వస్తున్నట్లు గోగర్దియానుండి వార్త అందాయి.

ఎండిపోయి ఉన్న కాలువలలో ఇప్పుడు మూడు నుండి నాలుగు అంగుళాలలోతు నీరు ఉన్నట్లుఆ వార్తలు తెలియజేస్తున్నాయి.

కట్టమీద, ముఖ్యమైన స్థానాలలోనూ ప్రత్యేక కావలా ఏర్పాటు చేయమని కోసీ ప్రాజెక్టు వద్ద పని జేసే అధికారులకు చీఫ్ ఇంజనీరు సర్క్యులరు పంపించినట్లు తెలుస్తోంది.

జూలై నెలో వారం నుండి సెప్టెంబరు మూడో వారం మధ్య పెద్ద ఎత్తున వరదలు రావచ్చునని, అప్పుడు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాల్సిఉంటుందనీ ఆ సర్క్యులర్‌లో సూచించారు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూన్ 17

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగుడైరెక్టరు నేడు అందజేసిన ది 15-6-64 ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేయు టోకు ధరలు. (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 220¾ పౌనులు)

ధాన్యం

నంబర్లు:	విజయవాడ	రు. 45 00	38 75
"	కాకినాడ	45 33	34 87
"	చిత్తూరు	53 33	38 50
అక్కుల్లు.	విజయవాడ	40 00	30 00
"	తాడేపల్లిగూడెం	42 67	32 00
"	కాకినాడ	41 33	31 00
"	అమదాలవలస	42 66	32 00
సన్నకృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	44 00	33 00
సన్నాలు:	అమదాలవలస	44 00	33 00
మొలకొలువులు:	నెల్లూరు	47 06	—

మిల్లు బియ్యం

నంబర్లు:	విజయవాడ	రు. 74 00	
"	కాకినాడ	76 86	
అక్కుల్లు:	విజయవాడ	63 00	
"	తాడేపల్లిగూడెం	64 86	
"	కాకినాడ	68 94	
"	అమదాలవలస	—	
సన్నకృష్ణ కాటుకలు:	తాడేపల్లిగూడెం	70 27	
నంబర్లు:	చిత్తూరు	85 48	
సన్నాలు:	అమదాలవలస	—	
మొలకొలువులు:	నెల్లూరు	74 00	

వేరుశనగ

కాయలు	విజయవాడ	89 78
"	నంద్యాల	84 88
"	ఆదోని	89 87
"	విజయనగరం	80 00
పప్పు	విజయవాడ	102 50
"	నంద్యాల	112 50
"	ఆదోని	115 00
"	విజయనగరం	122 66
నూనె	విజయవాడ	223 70
"	నంద్యాల	214 00
"	ఆదోని	215 00
"	విజయనగరం	231 00

ఆవరాలు

కందులు:	విజయవాడ	రు. 78 00
"	గుంటూరు	75 37
"	అమదాలవలస	75 37
మినుములు:	విజయవాడ	66 00
"	గుంటూరు	62 36
"	అమదాలవలస	77 00
పెసలు:	విజయవాడ	77 00
"	గుంటూరు	79 00
"	అమదాలవలస	79-57
శనగలు:	విజయవాడ	65 77

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	49 00
నంద్యాల:	పచ్చవి	46 00

బెల్లం

అనకాపల్లి:	మొదటిరకం	78 40
"	మూడవరకం	64 20
చిత్తూరు	మొదటిరకం	81 33
"	మూడవరకం	69 33

జీడిపప్పు

మోరి:	అమెరికన్‌రకం	రు. 614 00
"	దేశవాళి	591 00
"	బద్దలు	527 00
"	ముక్కలు	445 00

మిర్చి

జి2	ఒకటవ రకం గుంటూరు	184 00
జి	రెండు 2వ రకం "	175 00
జి2	చర్ల రకం "	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	800 00	800 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)

	కొత్తవి	పాతవి
విజయవాడ:	165 00	212 00
రాజమండ్రి	140 00	195 00
పాలకొల్లు:	170 00	210 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు. 120 00
"	కాస్పూరు	135 50
"	దుంపలు	105 00
కడపలో	కొమ్ములు	118 00
"	దుంపలు	102 00

జనపనార

విజయనగరం:	మొదటిరకం	65 99
	రెండవరకం	65 64
	మూడవరకం	57 69
అమదాలవలస	మొదటిరకం	60 00
	రెండవరకం	57 33
	మూడవరకం	54 69

ది ఆంధ్రబ్యాంక్ లిమిటెడ్
(రిజిస్టర్డ్ ఆఫీసు: 11/526, కంటోన్‌మెంట్‌రోడ్, మచిలీపట్నం)
సెంట్రల్ ఆఫీసు: హైదరాబాద్ (ఎ. పి.)
మా బ్రాంచి
మధురై (మద్రాసు రాష్ట్రంలో)
డోర్ నెం. 124, సౌత్ ఆవని మూల వీధి)



తే 22—6—64 వ తేదీ, సోమవారంనాడు
ఉదయం 10 గంటలకు
మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ యం భక్తవత్సలంగారిచే
తెరువబడును

కె. యస్. దత్ — చైర్మన్
టి. ఆర్. భగవత్ — జనరల్ మేనేజర్

Swastik

ఆంధ్ర ప్రజలు తమ స్వంత ఆంధ్ర లాటరీని కల్గియున్నారు.
2వ మన్సాస్ రాఫిల్, విజయనగరం
(ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి ఆధ్వర్యమున)
ప్రస్తుతము విడుదలచేయబడిన లాటరీ మన్సాస్ రాఫిల్ ఒక్కటే. ఇది ఒక్కటే విడువకుండా జరుగుతున్నది.
ప్రథమ నగదు బహుమతి రు. 1,15,000/- మరి యితర ఆకర్షణీయ బహుమతులు.
టిక్కెట్టు ధర రు. 1/-
60 ప్రీపెయిడ్ పుస్తకాలు కొన్నవారికి ప్రత్యేక ఆకర్షణ — క్లోజింగ్ తేదీ 14.7.1964
జ్ఞాపకముంచుకోండి
1. ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధికి మొదటి రాఫిల్‌లో కంటిబ్యూషన్ రు 90 000
2. మహారాజా అలక్‌నారాయణ్ సొసైటీ ఎడుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌కు రు 2,50,000
దేశానికి యిది సేవచేస్తుంది
ఒక టిక్కెట్టు కొనండి — మీరు బహుమతి పొందగలరు.
మన్సాస్ రాఫిల్, మన్సాస్ పోస్టు, విజయనగరం-4.

మధ్యప్రదేశ్ కాంగ్రెసుపై శాస్త్రి మంత్రివర్గ ప్రభావం

ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా అఖాభంగం

భోపాల్, జూన్ 16

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నమాశేశంలో ప్రధాన మంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు దేశంలోని సామాన్య ప్రజలంతా హర్షించుతూ వుండగా మధ్యప్రదేశ్‌లోని మంత్రివర్గ గ్రూపు కంగారువడుతోంది.

శ్రీ శాస్త్రి ప్రధానమంత్రి గానూ, కేంద్ర మంత్రివర్గంలోని ఒక కీలకస్థానంలో శ్రీ సంజీవ రెడ్డి వుండటం వలన మధ్యప్రదేశ్‌లోని కాంగ్రెసుపార్టీలో అనధికార గ్రూపుగా వున్న శ్రీ తరికోపుల్‌తెయిన్ ముఖ్యమంత్రి పోస్టు లభించుతుందని భావించబడుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రాను అనధికార గ్రూపు ఇబ్బందుల పాల్జేయవచ్చు అనే అందోళన ఏర్పడింది.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాన మంత్రి అయినపుడే శ్రీ డి. పి. మిశ్రా దాదా సంతోషించి వుండేవారు. ఎందువల్లనంటే దాదాపు 12 సంవత్సరాలకాలం అజ్ఞాతంగా వుండవలసి వచ్చిన శ్రీ మిశ్రాను మరల రాజకీయాల్లోకి తీసుకొనివచ్చి, అధికారంలోకి వచ్చేటట్లు సహాయ పడింది ఇందిరాగాంధీయే.

శ్రీమతి ఇందిరా గాంధీ పార్టీ నాయకత్వాన్ని స్వీకరించడానికి వెనకాడటం, అసలా ప్రతిపాదనకు పెద్దగా బలం లాభపోవటం మూలంగా శ్రీ మిశ్రా, మురార్జీ దేశాయి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి నిర్ణయించుకొన్నారు.

మురార్జీదేశాయ్‌కి శ్రీ డి.పి.మిశ్రాకు అనేక విషయాల్లో ఏకాభిప్రాయం వుండటమేగాక శ్రీ మురార్జీవలెనే శ్రీ మిశ్రా కూడా "గట్టి మనిషి" అని పేరుతెచ్చుకొన్నారు. ఆ ప్రమాణికి తగినట్లుగా మధ్యప్రదేశ్‌లో తాను వ్యవహరించాలని శ్రీ మిశ్రా ప్రయత్నించుతున్నారు.

శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ఏకగ్రీవంగా ఎన్నుకోబడతారని తెలిసిన వెంటనే శ్రీ మిశ్రా తప్పుకొన్నారు.

శ్రీ శాస్త్రి ప్రధాన మంత్రి కావడం తత్ఫలితంగా గ్రూపుకు ఆనందాన్ని కలిగించింది. రాష్ట్రంలో తాము తగినంతగా బలాన్ని సేకరించుకొంటే కేంద్రంలోని నాయకులు తమకు అవసరమైనంతగా సహాయపడగలరని భావించుతున్నారు.

ఏమైనప్పటికీ ఈ నూతన పరిస్థితి పరిణామం తమ ప్రత్యర్థి గ్రూపును బలపడ్డటం వలనే మిశ్రాగ్రూపు ప్రయత్నాలన్ని వమ్ము అయినట్లే ఎంచబడుతున్నది.

మధ్యప్రదేశ్ వ్యవహారాలు శ్రీ శాస్త్రికి బాగా ఇష్టపరకటనుండీ తెలిసినందున శ్రీ శాస్త్రి ప్రధానమంత్రి కావడం మధ్యప్రదేశ్‌లో తమకు మేలు జరుగుతుందనే ఆశాభావం పెరిగింది.

అయితే మధ్య ప్రదేశ్‌కు సంబంధించిన వారెవరూ కేంద్రమంత్రి వర్గంలో, స్థానంలో లేకపోవడం ఇక్కడ నిరుత్సాహానికి హేతువైంది. అఖిలభారత రాజకీయాల్లోఅనవసరంగా తలదూర్చేకంటే శ్రీ మిశ్రా మధ్యప్రదేశ్‌కు కేంద్రంలో తగిన ప్రాతినిధ్యం లభించేటట్లు ప్రయత్నించివుంటె బాగుండేదని సర్వత్రా విమర్శన వినబడుతోంది.

ముఖ్యప్రదేశ్ విస్తీర్ణంలో దేశం అంతటిలోకి పెద్ద రాష్ట్రం. పారిశ్రామికంగా అది అభివృద్ధి అవుతున్న విషయంకూడా ఇప్పుడు అంతా గుర్తించుతున్నారు.

అయితే నెహ్రూ మంత్రివరంలోకూడా మధ్యప్రదేశ్‌కు ప్రాతినిధ్యంలేదుకదా అనే భావంకూడా లేకపోలేదు. (ఐ. పి. ఎ)

మద్రాసుకు బర్మా భారతీయుల వలసతాకిడి

మద్రాసు, జూన్ 17

తమవ్యాపారాన్ని బర్మాప్రభుత్వం జాతీయం చేసినందువల్ల, ఆ దేశంనుండి పెద్దసంఖ్యలో భారతీయులు స్వదేశం తిరిగిరావడంసంభవమనీ యీ తాకిడి మద్రాసు రాష్ట్రానికి హెచ్చుగా వుండగలదని కేంద్ర ప్రభుత్వం యీ వారం మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

మూడు పక్షాల ప్రతినిధులసభ

సౌవన్నా సౌమాకు ఫనోవాంగ్ విజ్ఞప్తి

హాంకాంగ్, జూన్ 16

లావోసలోపాథెట్ లావో, మితవాద, తటస్థ వర్గాలప్రతినిధులు త్వరలోసమావేశంకావాలనీ, లావోస్‌గురించి 14 రాజ్యాల జెనీవా మహాసభ పునస్సమావేశ పరచేటందుకు ఆది పని చేయాలనీ పాథెట్ లావో నాయకుడు సౌఫనోవాంగ్ ప్రతిపాదించినట్లు నవజైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఈ సూచనను జూన్ 12 న తటస్థనాయకుడు శ్రీ సౌమాకు తెలిసినట్టు లావోస్ రేడియో ప్రకటించినట్లు నవజైనా వార్తాసంస్థ తెలిపింది.

"లావోస్ సమస్యను చర్చించేందుకూ, చక్కబరిచేందుకూ 14 రాజ్యాల సభకు మాత్రమే హక్కు వున్నదని సౌఫనోవాంగ్ తెలిపారు.

గోవాలో పడవల కార్మికుల సమ్మె

పాంజిమ్, జూన్ 17

గత వారం రోజులుగా జరుగుతున్నపడవల కార్మికుల సమ్మె పరిణామంగా వున్నప్పటికీ పరిస్థితిని గురించి, కేంద్ర కార్మికశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నారు.

ఐ. యన్. టి. యు సి యూనియన్‌కు అనుసరిస్తున్న యీ కార్మికులు బోనస్, యిన్సెంటివ్ అలవెన్సు శెలవు, ప్రావిడెంట్ ఫండు యిత్యాది కోర్కెలసాధన కోసం యీనెల 9 వ తేదీనుండి సమ్మె చేస్తున్నారు.



సంపాదకవర్గం: కాళ్రగడ్డ కాశీగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి, ఉప్పుల వెంకటరామయ్య. విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాళ్రగడ్డ కాశీగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్స్ ప్రింటర్ విజయవాడ-4.